పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 సోమవారం 21-09-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

## వరంగల్ ఎయిర్‌పోర్టుకు
# మంచి పేరు సూచించండి



- ప్రజలను కోరిన సీఎం రేవంత్
- ప్రాజెక్టును పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఏఏఐకి భూమి అప్పగింత
- మూడు ప్యాకేజీలుగా పనులు, డిసెంబర్‌లో శంకుస్థాపన చేసేందుకు ప్రణాళిక

2లో

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వరంగల్ (మామునూరు) విమానాశ్రయానికి సముచితమైన పేరును సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ ప్రాజెక్టును తమ ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ఆయన

## ది ప్రకృతి తెచ్చిన కరవు కాదు
# ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు



- శ్రీశైలం నుంచి 84 టీఎంసీలు వాడామన్నది పచ్చి అబద్ధం
- గత మూడేళ్లలో ఏపీ 718, తెలంగాణ కేవలం 216 టీఎంసీలే వాడిందన్న హరీశ్ రావు
- రాష్ట్ర చరిత్రలోనే ఈ ఏడాది అత్యల్పంగా కృష్ణా జలాల వినియోగం
- నీళ్లు, మోటార్లు ఉన్నా ప్రభుత్వం వాడుకోలేకపోయిందని విమర్శ- మిగతా 2 లో

# జన్వాడలోని కేటీఆర్ ఫామ్‌హౌస్ వద్ద ఉద్రిక్తత



- కేటీఆర్ ఫామ్‌హౌస్ వైపు బయలుదేరిన కాంగ్రెస్ ఎంపీలు, కీలక నేతలు.. భారీగా పోలీసుల మోహరింపు
- ప్రజాభవన్ నుంచి అక్కడకు బయలుదేరిన కాంగ్రెస్ నేతలు
- భూములను ఆక్రమించారంటూ కాంగ్రెస్ నేతల ఆరోపణ- మిగతా 2 లో

## విజయ్ ఫోన్‌తో ఆశ్చర్యపోయా ఆయన చాలా సింపుల్



- విజయ్ కుమారుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడంతో ఆయన కాల్ చేశారని వెల్లడి
- విజయ్ చాలా నిరాడంబరంగా ఉంటాడన్న సేతుపతి
- జన నాయగన్ సెట్స్‌పై చూసినప్పుడు క్యూట్‌గా కనిపించారని వ్యాఖ్య

తమిళనాడు ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు విజయ్‌తో తనకున్న అనుబంధం గురించి నటుడు విజయ్ సేతుపతి- మిగతా 2 లో

## కర్ణాటక పర్యటనలో
# అమిత్ షాకు అస్వస్థత



- హుబ్బళ్లి పర్యటనలో అస్వస్థతకు గురైన అమిత్ షా
- మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గైర్హాజరు
- వైద్యుల సూచన మేరకు హోటల్‌లోనే విశ్రాంతి
- ఆయన స్థానంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

కర్ణాటక పర్యటనలో ఉన్న కేంద్ర హోంమ- మిగతా 2 లో

## బ్రిక్స్ సదస్సుతో ప్రపంచ వేదికపై
# భారత్ స్థానం మరింత బలోపేతం!

- బ్రిక్స్ సదస్సు నిర్వహణలో భారత దౌత్యంపై డైరెక్టస్ ప్రత్యేక నివేదిక
- పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించడంతో భారత వాదనలకు లభించిన మద్దతు
- క్వాడ్‌లో ఉంటూనే బ్రిక్స్‌లో కీలక పాత్ర పోషిస్తున్నట్లు 'డైరెక్టస్' ప్రస్తావన
- అమెరికాతో సంబంధాలు కొనసాగిస్తూ రష్యాతో భాగస్వామ్యం కీలకమని వ్యాఖ్య
- భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ.. భారత్ తన భద్రతకు సంబంధించిన అంశాలను ప్రస్తావించిందని వెల్లడి



2లో

న్యూఢిల్లీ వేదికగా జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు తర్వాత అంతర్జాతీయ వేదికపై భారత్‌కు దౌత్యపరమైన ప్రాధాన్యం మరింత స్పష్టమైందని 'డైరెక్టస్' నివేదిక పేర్కొంది. ముఖ్యంగా 2025 పహల్గామ్ ఉగ్రదాడిని బ్రిక్స్ న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో తీవ్రంగా ఖండించడం, సరిహద్దు దాటి ఉగ్రవాదుల కదలికలు,

## ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేరు కానీ విదేశీ విద్య అందిస్తారంట!



- ఫీజు బకాయిలు అందకపోవడంతో విద్యార్థులు మానసిక క్షోభకు గురవుతున్నారన్న ఆవేదన
- బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్న సంజయ్

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.- మిగతా 2 లో

## ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి?



- 22ఏ బాధితుల సమావేశానికి హాజరైన హరీశ్ రావు
- లక్షలాది మందికి కంటిమీద కునుకు లేకుండా చేశారని మండిపాటు
- పొంగులేటి అత్యాశ ఆయన దుఃఖానికి కారణమవుతుందని వ్యాఖ్య

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్- మిగతా 2 లో

## ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కుట్ర
# కేసీఆర్‌పై అసెంబ్లీలో రేవంత్ ఆరోపణలు

- స్పీకర్‌ను దూషించడంపై రేవంత్ ఆగ్రహం
- ప్రజాసమస్యలపై చర్చకు ప్రభుత్వం సిద్ధమని వెల్లడి
- బీఆర్ఎస్ సభ్యులను ఉసిగొలిపారని విమర్శ
- స్పీకర్‌కు కేసీఆర్ క్షమాపణ చెప్పలేదని వ్యాఖ్య



2లో

అసెంబ్లీ స్పీకర్‌ను దూషించిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. స్పీకర్‌పై మాటల దాడికి పాల్పడటం పార్లమెంట్, ముంబయి, పుల్వామా దాడులతో సమానమని వ్యాఖ్యానించారు. ప్రజాసమస్యలపై చర్చ జరగకుండా అడ్డుకునేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కుట్రకు తెరతీశారని ఆరోపించారు. శాసనసభలో బుధవారం మాట్లాడిన సీఎం.. స్పీకర్ స్థానాన్ని, ఆయన తల్లిని అవమానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. స్పీకర్‌ను దూషించిన ఘటనను సభ్యులంతా ముక్తకంఠంతో ఖండించారని తెలిపారు. ఇలాంటి ఘటన తర్వాత కేసీఆర్ స్వయంగా స్పీకర్‌తో మాట్లాడి క్షమాపణలు చెబుతారని ప్రజాస్వామ్యవాదులు భావించారని అన్నారు.

## పదో తరగతి ఫెయిల్ గ్రేస్ మార్కులతో పాసయ్యా

మొదటిపేజీ తరువాయి – పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. సోమవారం నెల్లూరు జిల్లాలో జరిగిన 'షైనింగ్ స్టార్ అవార్డ్స్ – 2026' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు, మెడల్స్, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ తన జీవితంలోని ఆసక్తికర విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. తాను పదో తరగతి ఫెయిల్ అయ్యానని, ఆ తర్వాత గ్రేస్ మార్కులతో పాస్ అయినట్లు వెల్లడించారు. ఆ వైఫల్యమే తనలో పట్టుదలను పెంచిందని, మూడేళ్ల డిగ్రీలో యూనివర్సిటీ టాపర్‌గా నిలిచి స్టాటిస్టిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించానని గుర్తుచేసుకున్నారు. కష్టపడి చదివితేనే లక్ష్యాలను చేరుకోగలరని విద్యార్థులకు సూచించారు. చదువు పూర్తయ్యాక వీఆర్సీలో రూ.40 జీతానికి పార్ట్‌టైం లెక్చరర్‌గా పనిచేశానని, ప్రభుత్వ అధ్యాపకుడిగా అవకాశం వచ్చినా రాజీనామా చేసి, ట్యూషన్లు చెబుతూ కష్టపడి ఈ స్థాయికి వచ్చానని వివరించారు. యువనేత నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని మంత్రి కొనియాడారు. ఈ మార్పులను, అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## తెలంగాణకు కొత్త మెట్రో

మొదటిపేజీ తరువాయి – సోమవారం రాజ్యసభలో కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఈ విషయాన్ని వెల్లడించారు. బీజేపీ ఎంపీ ఆర్. కృష్ణయ్య అడిగిన ప్రశ్నకు ఆయన రాతపూర్వక సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 26 నగరాల్లో 1,159 కిలోమీటర్ల మేర మెట్రో నెట్‌వర్క్ ఉందని మంత్రి తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్–1ను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో అమలు చేసిందని, ఈ ప్రాజెక్టుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద కేంద్రం రూ.1,204 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. ఇదే క్రమంలో పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎటువంటి మెట్రో ప్రాజెక్టులు అమలులో లేవని, అందువల్ల కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందించలేదని కూడా స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మెట్రో ఫేజ్–2 విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. శంషాబాద్ విమానాశ్రయం, ఐటీ హబ్స్, పాతబస్తీ మరియు శివారు ప్రాంతాలను కలుపుతూ పలు కారిడార్లలో విస్తరణ చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలను (డీపీఆర్) కూడా ఇప్పటికే కేంద్రానికి సమర్పించింది. ప్రాజెక్టు వ్యయాన్ని చెరిసగం పంచుకోవడానికి లేదా అవసరమైతే పూర్తి వ్యయాన్ని భరించడానికైనా సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు మెట్రో విస్తరణ అత్యవసరమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే కేంద్ర మంత్రులతో పలుమార్లు చర్చలు జరిపారు. అయితే, కేంద్ర ప్రభుత్వం తాజాగా చేసిన ప్రకటనతో కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన తుది అనుమతులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని స్పష్టమవుతోంది.c

## తిరుమలకు భారీగా భక్తుల రాక

మొదటిపేజీ తరువాయి – రోజులుగా కొనసాగుతున్న రద్దీ సోమవారం కూడా తీవ్రస్థాయిలో ఉంది. దీంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని మొత్తం 31 కంపార్ట్‌మెంట్లు భక్తులతో పూర్తిగా నిండిపోయాయి. ప్రస్తుతం టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. నిన్న ఆదివారం (జులై 19) ఒక్కరోజే 90,956 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారికి 33,046 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.05 కోట్లుగా నమోదైంది. రద్దీకి అనుగుణంగా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఆదివారం నాడు టీటీడీ మొత్తం 4.44 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయించింది. అదేవిధంగా, 2.94 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేసింది. యాత్రికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వైద్య కేంద్రాల ద్వారా 3,708 మందికి వైద్య సేవలు అందించినట్లు టీటీడీ వెల్లడించింది. భక్తుల రద్దీ కొనసాగుతున్నందున, యాత్రికులు ఈ విషయాన్ని గమనించి తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జ్... స్పందించిన రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి – విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడాన్ని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. ఇది అత్యంత అప్రజాస్వామికమని, భారతీయ సంప్రదాయానికి విరుద్ధమని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తరుణంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు ఢిల్లీ వేదికగా నిరసన చేపట్టారు. నీట్ వంటి పోటీ పరీక్షల్లో వరుసగా చోటుచేసుకుంటున్న పేపర్ లీకేజీలు, ఇతర అక్రమాలపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో చోటుచేసుకున్న తోపులాటతో ఉద్రిక్తత నెలకొనగా, ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేసి, టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనపై రాహుల్ గాంధీ ఘాటుగా స్పందించారు. "ఢిల్లీ వీధుల్లో నిరసన తెలుపుతున్న వారు నేరస్థులు కాదు, తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులు. వారిపై బలప్రయోగం చేయడం తగదు" అని ఆయన హితవు పలికారు. దేశంలో 152 పేపర్ లీకేజీల వల్ల సుమారు 7.5 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నా, ప్రభుత్వం మాత్రం బాధ్యులను కాపాడటానికే ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.ద

## కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత

మొదటిపేజీ తరువాయి – అమిత్ షా శనివారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుబ్బళ్లిలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమానికి ఆయన హాజరు కాలేకపోయారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో ఆయన హోటల్‌కే పరిమితమయ్యారు. హుబ్బళ్లిలోని కేఎల్‌ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసవిర్మఠ్ మెడికల్ కాలేజీ నూతన భవనాన్ని, 1,200 పడకల కేఎల్‌ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను అమిత్ షా ప్రారంభించాల్సి ఉంది. రూ.700 కోట్ల వ్యయంతో ఈ మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమం నిమిత్తం షెడ్యూల్ ప్రకారమే శుక్రవారం రాత్రి ఆయన హుబ్బళ్లి చేరుకుని ఒక హోటల్‌లో బస చేశారు. అయితే, శనివారం ఉదయం ఆయన అనారోగ్యానికి గురికావడంతో ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. అమిత్ షా గైర్హాజరీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యా శాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనారోగ్య కారణాల వల్లే అమిత్ షా ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని కేఎల్‌ఈ సొసైటీ ఛైర్మన్ ప్రభాకర్ కోరే స్పష్టం చేశారు.

## విజయ్ ఫోన్‌తో ఆశ్చర్యపోయా.. ఆయన చాలా సింపుల్



మొదటిపేజీ తరువాయి – ఆసక్తికర విషయాలను వెల్లడించారు. విజయ్ నిరాడంబరత తనను ఎంతగానో ఆశ్చర్యానికి గురిచేసిందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ జన్మదినం సందర్భంగా తాను శుభాకాంక్షలు తెలియజేశానని, ఆ తర్వాత ఊహించని విధంగా విజయ్ నుంచి తనకు ఫోన్ కాల్ వచ్చిందని సేతుపతి ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. "ప్రియ మిత్రమా" అంటూ విజయ్ తనతో మాట్లాడారని, తన కుమారుడికి విషెస్ చెప్పినందుకు ఆయన ఎంతో సంతోషం వ్యక్తం చేశారని విజయ్ సేతుపతి తెలిపారు. అగ్ర నటుడైనప్పటికీ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడటం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని ఆయన అన్నారు. ఈ స్థాయికి చేరుకున్నా విజయ్ ఎంతో నిరాడంబరంగా ఉంటారని ప్రశంసల జల్లు కురిపించారు. గతంలో 'జన నాయగన్' చిత్ర సెట్స్‌లో విజయ్‌ను చూశానని, అప్పుడు ఆయన ఎంతో ఆకర్షణీయంగా కనిపించారని తన పాత జ్ఞాపకాలను పంచుకున్నారు.

## దశాబ్దాల మొండి సమస్యకు మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం

మొదటిపేజీ తరువాయి – విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం చూపారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు యాజమాన్య హక్కులు కల్పించే ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా, 'మన ఇల్లు -- మన లోకేశ్' కార్యక్రమం కింద రెండో విడతలో సుమారు 3,000 కుటుంబాలకు ఈ నెల 21, 22 తేదీల్లో శాశ్వత పట్టాలు పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గంలోని కొండవాలు, అటవీ, దేవాలయ భూముల్లో వేలాది కుటుంబాలు దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నాయి. అయితే, ఆ స్థలాలపై వారికి ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ ఆస్తులను పిల్లలకు బదిలీ చేయాలన్నా, అత్యవసరానికి రుణం పొందాలన్నా వీలుకాని దుస్థితి నెలకొంది. ఎన్నికల ప్రచారంలో ఈ సమస్యను గుర్తించిన లోకేశ్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారం, అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు చేపట్టారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే తొలి విడతలో భాగంగా రత్నాల చెరువు, యర్రబాలెం, నీరుకొండ వంటి ప్రాంతాల్లో 3,002 మందికి సుమారు రూ.1,000 కోట్ల విలువైన భూములపై శాశ్వత హక్కులు కల్పించారు. ప్రస్తుతం రెండో విడతలో భాగంగా మంగళగిరి డీజీపీ కార్యాలయం సమీపంలోని సీకే కన్వెన్షన్ హాలులో పట్టాల పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ విడతలో అందించే పట్టాల మార్కెట్ విలువ కూడా సుమారు రూ.1,000 కోట్లు ఉంటుందని అంచనా.

**వివిధ కేటగిరీల కింద పట్టాల పంపిణీ:**

సెక్షన్ 22ఏ సమస్యకు పరిష్కారం: మంగళగిరి, నవులూరు గ్రామాల్లోని కొన్ని సర్వే నంబర్ల భూములు సెక్షన్ 22ఏ(1)(ఛ) కింద నిషేధిత ఆస్తుల జాబితాలో ఉండటంతో 1,622 నివాస గృహాల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఈ నిషేధాన్ని తొలగిస్తూ, ఆర్డీవో ధ్రువీకరించిన 'ప్రాపర్టీ ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్ల'ను మంత్రి లోకేశ్ లబ్ధిదారులకు అందజేయనున్నారు.

**స్టీల్ బ్రిడ్జ్ నిర్వాసితులకు పట్టాలు:** అమరావతిలో బకింగ్‌హామ్ కాలువపై స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణంతో నిర్వాసితులైన 81 మందికి పునరావాసం కింద ఆత్మకూరు లేఅవుట్‌లో ప్లాట్లను కేటాయించారు. వీరికి సంబంధించిన పట్టాలను కూడా ఈ కార్యక్రమంలో పంపిణీ చేయనున్నారు.

**+.ా.వీం.చీశీ.30 కింద క్రమబద్ధీకరణ:** 150 చదరపు గజాల లోపు విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను క్రమబద్ధీకరిస్తూ 906 పట్టాలను సిద్ధం చేశారు. వీటిలో తాడేపల్లి మండలానికి 630, మంగళగిరి మండలానికి 276 పట్టాలు ఉన్నాయి. మొత్తంమీద, దశాబ్దాలుగా కాగితాలపై హక్కుల్లేక అభద్రతాభావంతో జీవిస్తున్న వేలాది కుటుంబాలకు మంత్రి లోకేశ్ చొరవతో శాశ్వత భరోసా లభించనుంది.

## బ్రిక్స్ సదస్సుతో ప్రపంచ వేదికపై భారత్ స్థానం మరింత బలోపేతం!



మొదటిపేజీ తరువాయి – ఉగ్రవాదానికి నిధులు, సురక్షిత స్థావరాలకు వ్యతిరేకంగా స్పష్టమైన వైఖరి తీసుకోవడం భారత్ చాలాకాలంగా ప్రస్తావిస్తున్న అంశాలకు మద్దతు లభించినట్లయిందని తెలిపింది. పహల్గామ్ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా నేరపూరితమైనదిగా, సమర్థించలేనిదిగా పేర్కొన్నాయి. ఉగ్రవాద చర్యలకు పాల్పడినవారితో పాటు వారికి మద్దతు ఇచ్చేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా డిక్లరేషన్ స్పష్టం చేసింది. అయితే డిక్లరేషన్‌లో పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. ఈ అంశాన్ని దాచాల్సిన అవసరం లేదని, అదే సమయంలో అతిగా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం కూడా లేదని 'డైరెక్టస్' పేర్కొంది. వివిధ భౌగోళిక, రాజకీయ ప్రయోజనాలు ఉన్న దేశాలు కలిసి ఉగ్రవాదంపై ఇలాంటి భాషను అంగీకరించడం భారత్‌కు దౌత్యపరంగా ముఖ్యమైన పరిణామమని విశ్లేషించింది. ఉగ్రవాదాన్ని కేవలం దాడి చేసిన వ్యక్తితో మాత్రమే పరిమితం చేయలేమని నివేదిక పేర్కొంది. ఆయుధాలు, శిక్షణ, నిధులు, సమాచార వ్యవస్థలు, నియామక నెట్‌వర్క్‌లు, సురక్షిత ప్రాంతాల వంటి మొత్తం వ్యవస్థపై చర్యలు అవసరమని తెలిపింది. ఈ అంశాలపై బ్రిక్స్ డిక్లరేషన్‌లో వచ్చిన ప్రస్తావన ప్రాధాన్యమైనదని పేర్కొంది. అదే సమయంలో భారత్ అనుసరిస్తున్న బహుముఖ విదేశాంగ విధానాన్ని కూడా నివేదిక ప్రస్తావించింది. అమెరికాతో సంబంధాలను విస్తరిస్తూనే రష్యాతో భాగస్వామ్యాన్ని భారత్ కొనసాగిస్తోంది. క్వాడ్‌లో సభ్యత్వంతో పాటు బ్రిక్స్‌లో కీలక పాత్ర పోషిస్తోంది. చైనాతో విభేదాలు ఉన్నప్పటికీ.. జాతీయ ప్రయోజనాలకు అవసరమైన చోట ఆ దేశంతో చర్చలు కొనసాగిస్తోంది. వివిధ దేశాల మధ్య భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ.. భారత్ తన భద్రతకు సంబంధించిన అంశాలను బ్రిక్స్ వంటి వేదికపై చర్చకు తీసుకురాగలిగిందని 'డైరెక్టస్' విశ్లేషించింది. దీనివల్ల ఏ ఒక్క భౌగోళిక రాజకీయ కూటమిపై ఆధారపడకుండా స్వతంత్రంగా వ్యవహరించే దేశంగా భారత్ తన దౌత్యపరమైన స్థాయిని మరింత స్పష్టంగా చూపించిందని నివేదిక పేర్కొంది.

## ది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు



మొదటిపేజీ తరువాయి – మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చినవి కావని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థత వల్ల ఏర్పడిన కాంగ్రెస్ మార్క్ కరవు అని ఆయన ఆరోపించారు. కృష్ణా జలాలు వినియోగంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, ఈ ఏడాది శ్రీశైలం నుంచి 84 టీఎంసీల నీటిని వినియోగించుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పేర్కొనడం పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. వాస్తవానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటివరకు కేవలం 8 టీఎంసీల నీటిని మాత్రమే మళ్లించారని ఆయన స్పష్టం చేశారు. కల్వకుర్తి పథకంలోని ఐదు మోటార్లలో కేవలం రెండే పని చేస్తుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గత మూడేళ్లలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ 718 టీఎంసీల నీటిని వినియోగించుకోగా, తెలంగాణ కేవలం 216 టీఎంసీలకే పరిమితమైందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2024–25 ఆర్థిక సంవత్సరంలోనే అత్యంత తక్కువ స్థాయిలో కృష్ణా జలాలను వినియోగించుకోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. "నీళ్లు అందుబాటులో ఉన్నాయి, ఎత్తిపోసేందుకు మోటార్లు సిద్ధంగా ఉన్నాయి. అయినప్పటికీ నీటిని మళ్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. అందుకే ఇది కాలం తెచ్చిన కరవు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరవు" అని ఆయన ఎద్దేవా చేశారు. ఏపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు, వెలిగొండ ప్రాజెక్టుల ద్వారా అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నా, తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండటం దారుణమని దుయ్యబట్టారు.

## జన్వాడలోని కేటీఆర్ ఫామ్‌హౌస్ వద్ద ఉద్రిక్తత



మొదటిపేజీ తరువాయి – రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం జన్వాడలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సంబంధించినదిగా చెబుతున్న జన్వాడ ఫామ్‌హౌస్, ఆ పరిసర ప్రాంతాల్లోని భూముల కేటాయింపులపై నిజానిజాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కాంగ్రెస్ ఎంపీలు, ముఖ్య నాయకులు ప్రజాభవన్ నుంచి అక్కడికి బయలుదేరారు. బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుల కుటుంబాలు నిబంధనలకు విరుద్ధంగా భూములను ఆక్రమించారనే ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ బృందం ఈ పర్యటనకు పిలుపునిచ్చింది. కాంగ్రెస్ నేతల పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు చోటుచేసుకోకుండా పోలీసు యంత్రాంగం ఫామ్‌హౌస్ పరిసరాల్లో ముందస్తుగా భారీగా బలగాలను మోహరించింది. మార్గమధ్యంలో ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. మరోవైపు, జన్వాడ ఫామ్‌హౌస్ భూమి తన సొంత ఆస్తి అని, కేటీఆర్‌కు అందులో ఎటువంటి యజమాని హక్కులు లేవని, కేవలం లీజుకు మాత్రమే ఇచ్చానని యజమాని ప్రదీప్ రెడ్డి నిన్న స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## పశ్చిమాసియా యుద్ధంలో మునిగిన ప్రపంచం



మొదటిపేజీ తరువాయి – నెట్టేసింది. అమెరికా వైమానిక దాడులు, ఇరాన్ ప్రతీకార దాడుల నడుమ హర్మూజ్ జలసంధి ద్వారా చమురు రవాణా ప్రస్తుతం యుద్ధానికి ముందు నాటితో పోలిస్తే సుమారు మూడింట రెండు వంతులకు చేరుకుందని ట్రంప్ ప్రభుత్వం తెలిపింది. అదే సమయంలో, ఇరాన్ ఈ ఘర్షణను మరింత విస్తృతం చేస్తూ సూయజ్ కాలువకు కూడా ముప్పు తలపెట్టే అవకాశం ఉందని నాటో మాజీ కమాండర్ హెచ్చరించారు. హర్మూజ్ జలసంధి ద్వారా రవాణా పూర్తిగా స్తంభించిపోయిందనే వార్తలను అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ తోసిపుచ్చారు. ప్రస్తుత సగటు ప్రకారం ఈ జలసంధి ద్వారా రోజుకు 70 మిలియన్ బారెళ్ల చమురు, బైపాస్ పైప్‌లైన్ల ద్వారా మరో 70 మిలియన్ బారెళ్ల చమురు సరఫరా అవుతోందని ఆయన వెల్లడించారు. గల్ఫ్ ప్రాంతం నుండి మొత్తం 140 మిలియన్ బారెళ్ల సరఫరా జరుగుతోందని, ఇది గత మార్చి నెలతో పోలిస్తే గణనీయంగా పెరిగిందని చెప్పారు. ఓడల సంఖ్య తగ్గినప్పటికీ, ప్రపంచ మార్కెట్‌కు కొరత లేకుండా చూడటానికి పెద్ద ట్యాంకర్లను ఉపయోగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ జరిపిన దాడిలో ఇద్దరు అమెరికా సైనికులు మరణించగా, మరొకరు గల్లంతయ్యారు. దీనికి ప్రతికారంగా అమెరికా దళాలు ఇరాన్‌పై సరికొత్త దాడులు జరిపాయి. ఇరాన్ సహకారం ఉన్నా లేకపోయినా ఈ జలసంధి ద్వారా రవాణాకు రక్షణ కల్పిస్తామని అమెరికా పేర్కొంది. అయితే డెమొక్రాటిక్ సెనేటర్ మార్క్ వార్నర్ ఈ అంచనాలను తప్పుపట్టారు. యుద్ధం కారణంగా వర్జీనియాలో పెట్రోల్ ధర గాలన్‌కు 2.81 డాలర్ల నుండి 4 డాలర్లకు, డీజిల్ ధర 5 డాలర్లకు పెరిగిందని, ఈ యుద్ధం ఒక పెద్ద విపత్తు అని ఆయన విమర్శించారు. నాటో మాజీ సుప్రీం అలైడ్ కమాండర్, రిటైర్డ్ అడ్మిరల్ జేమ్స్ స్టావ్రిడిస్ ఇరాన్ తదుపరి వ్యూహంపై సంచలన హెచ్చరికలు చేశారు. హర్మూజ్ జలసంధి మాత్రమే కాకుండా, పశ్చిమ ప్రాంతంలో ఉన్న హౌతీ తిరుగుబాటుదారులను వాడుకుని సూయజ్ కాలువను మూసివేయడానికి ఇరాన్ ప్రయత్నిస్తోందని అన్నారు. ఎర్రసముద్రం ఉత్తర సరిహద్దుకు సమీపంలో ఉన్న జోర్డాన్‌పై ఇటీవల జరిగిన దాడులకు, ఈ వ్యూహానికి సంబంధం ఉండవచ్చని ఆయన విశ్లేషించారు. ఇరాన్ కనుక సూయజ్ కాలువను అడ్డుకుంటే ప్రపంచ వాణిజ్యం కోలుకోలేని దెబ్బతింటుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి



మొదటిపేజీ తరువాయి – పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లు, కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించిందని, ప్రజలకు అత్యవసరమైన విమానాశ్రయ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఆ భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఏఏఐ) అప్పగించినట్లు తెలిపారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉపాధి, పెట్టుబడులకు ఒక నూతన ముఖద్వారమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానమవుతున్న తెలంగాణకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

**మూడు ప్యాకేజీల్లో పనులు**

విమానాశ్రయ నిర్మాణ పనులను ఏఏఐ మూడు ప్యాకేజీలుగా చేపడుతోంది. మొదటి ప్యాకేజీలో 953 ఎకరాల ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణం, రెండో ప్యాకేజీలో రన్‌వే, పార్కింగ్, డ్రైనేజీ వ్యవస్థల పనులు ఉంటాయి. మూడో ప్యాకేజీలో భాగంగా రూ. 213.59 కోట్ల అంచనా వ్యయంతో టెర్మినల్ భవనం, ఏటీసీ టవర్, ఫైర్ స్టేషన్, పవర్ సబ్‌స్టేషన్లను నిర్మించనున్నారు. వీటికి సంబంధించిన టెండర్లను నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డిసెంబర్‌లో విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# పి ఆర్ జి టి ఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఏర్పాటు

## గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి






**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 20(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్ (పి ఆర్ జి టి ఏ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీని ఆదివారం ఏర్పాటు చేశారు. జిల్లాలోని మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జనరల్ గురుకుల సొసైటీలకు చెందిన ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో 24 మంది సభ్యులతో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.జిల్లా కమిటీ అధ్యక్షుడిగా కొప్పుల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా నల్లమల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా ఎం. శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా దాసరి సరిత, గౌరవ అధ్యక్షుడిగా గంగావతి వెంకటేష్, అదనపు ప్రధాన కార్యదర్శిగా కె.మేరీ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బాలాజీ, వి.గోపి, ఎ.బాషాలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. జిల్లాలోని గురుకుల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. అన్ని గురుకుల సొసైటీల ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ వారి హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు. టి ఆర్ జి టి ఏ రాష్ట్ర అధ్యక్షుడు వేమిరెడ్డి దిలీప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తోందన్నారు. గురుకుల వ్యవస్థలోని సమస్యల పరిష్కారానికి ఉమ్మడి గురుకులాల కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు, 010 పద్దు ద్వారా జీతాల చెల్లింపు, హెల్త్ కార్డుల జారీ, కేర్‌టేకర్ల నియామకం వంటి ప్రధాన అంశాలపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. నూతన జిల్లా కమిటీ ఏర్పాటుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను మరింత సమర్థవంతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సంఘం బలోపేతంగా పనిచేస్తుందని రాష్ట్ర నాయకులు గుర్రం రమేష్ గౌడ్, నిర్మలానందం, ఉప్పు అశోక్, రామకృష్ణారెడ్డి, కమటం నాగేశ్వరరావు, పానుగంటి విజయ్, లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, పగుడాల నరసింహ, జానకి రాములు తెలిపారు.

# డీజే మోతలు వద్దు భక్తి మార్గంలో వినాయక నిమజ్జనం ముద్దు



## బిక్కనూర్ ఎస్సై అనిల్ కుమార్

## ఘనంగా స్నేహ పబ్లిక్ స్కూల్ లో వినాయక నిమజ్జనం



**పోరు తెలంగాణ న్యూస్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి భిక్నూర్ సెప్టెంబర్ 20 బిక్కనూర్ :** పట్టణ కేంద్రంలో గల స్థానిక స్నేహ పబ్లిక్ స్కూల్ నందు వినాయక నిమజ్జన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై అనిల్ కుమార్ హాజరై వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ యువత వినాయక పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని మరియు అధిక శబ్దంతో నడిచే డీజే లకు దూరంగా ఉంటూ ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా కార్యక్రమాలు చేయకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఆయన అన్నారు మరియు పాఠశాల కరస్పాండెంట్ ఎండి సలీం మాట్లాడుతూ స్నేహ పబ్లిక్ స్కూల్ నందు వినాయక పండగను పురస్కరించుకొని ఏడు రోజులు విద్యార్థులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన వినాయక నిమర్జనం కార్యక్రమానికి విచ్చేసిన భిక్నూర్ ఎస్సై అనిల్ కుమార్ మరియు భిక్నూర్ వార్డ్ మెంబర్స్ కర్రోళ్ల రాజు, గజ్జే వేణు గార్లకు శాల్వాతో సన్మానించినారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు మరియు బిక్కనూరు పట్టణ ప్రజా ప్రతినిధులు మరియు ప్రవీణ్ కుమార్ లింగాల మోహన్ గౌడ్ న్యాయవాది నాగరాజు రవి ఉపాధ్యాయ బృందం బిక్కనూరు ప్రజలు పాల్గొన్నారు.

# కర్మాన్‌ఘాట్ హనుమద్ సన్నిధిలో మిన్నంటిన ఆధ్యాత్మిక చైతన్యం

## 'లక్ష కోట్ల నామ జప భక్తి పారాయణం' అద్భుత ప్రారంభం



కర్మాన్‌ఘాట్‌లోని చారిత్రాత్మక శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం సెప్టెంబర్ 19 శనివారం మహత్తర ఆధ్యాత్మిక అనుభూతికి వేదికైంది. లోక కళ్యాణార్థం, భక్తజనులలో దైవ చింతనను పెంపొందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన "లక్ష కోట్ల నామ జప భక్తి పారాయణం" వేడుకగా ప్రారంభమైంది. ఆలయ ప్రాంగణమంతా "ఓం నమో ఆంజనేయ స్వామియే నమః" అనే నామస్మరణతో ప్రతిధ్వనించింది.

**నామ స్మరణతో పులకించిన భక్తజనం**

ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక యజ్ఞంలో భాగంగా చేపట్టిన "లక్ష కోట్ల నామ జప పారాయణం"లో వేలాదిమంది భక్తులు ఏకధాటిగా పాల్గొని స్వామివారి నామాన్ని స్మరించారు. హనుమంతుడు తన గుండెలో రాముడు, సీతలను చూపిస్తున్న మనోహరమైన రూపాన్ని దర్శించుకుంటూ, భక్తితో తన్మయత్వం చెందారు. ఆధ్యాత్మిక బాటలో మోక్ష మార్గం గొప్పది. శ్రీ శ్రీ స్వామి ఓం స్వరూప్ గురుజీ, విశ్వభక్తి సేవా ప్రచారకులు,స్వచ్ఛంద, నిస్వార్థ సేవారత్న శ్రీ శ్రీ శ్రీ స్వామి ఓం స్వరూప్ గురుజీ తన దివ్య ఆశీస్సులు అందజేశారు. వారి ప్రసంగం భక్తులలో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. భక్తి మార్గమే మోక్ష మార్గం. హనుమంతుని సేవ రామ సేవ కంటే మిన్న. మనసులో నిరంతరం నామస్మరణ చేయడం ద్వారానే పరమాత్మను చేరుకోగలం. భక్తితో పాటు సమాజ ధర్మాన్ని పాటించడం, మానవ సేవ చేయడం కూడా ముఖ్యం అని ఉద్ఘాటించారు. "భక్తి మార్గం... మోక్ష మార్గం..." అనే సందేశాన్ని భక్తుల హృదయాలలో నాటారు.

**ప్రశాంతంగా సాగిన దర్శనం.. నిర్వాహకుల కృషి**

ఆలయ ఈఓ లావణ్య ప్రత్యేక అనుమతితో, అలాగే ఆలయంలోని ప్రసాద్ పూర్తి సహకారంతో ఈ దర్శన కార్యక్రమం ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎంతో ప్రశాంతంగా జరిగింది. వీరికి తోడుగా సావిత్రి పట్నాల, కైలాస శ్రీధర్ కార్యక్రమ నిర్వహణలో ఎంతో సహకరించారు. ఈ సేవారత్నాల విశేష కృషి వల్ల ఈ ఆధ్యాత్మిక సంబరం భక్తులకు చిరస్మరణీయమైన అనుభూతిని అందించింది. ఆంజనేయ స్వామి అందరికీ శుభాలను కలుగజేయాలని కోరుకుంటూ, ఈ ఆధ్యాత్మిక యజ్ఞం రాబోయే రోజుల్లో కూడా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. నామ జపంతో లభించిన ఆధ్యాత్మిక శక్తి భక్తులలో శాంతి, సంతోషాలను నింపింది.

# బీమా క్లెయిమ్ చెక్కు అందజేత

## బీమా కుటుంబానికి ఎంతో ధీమా

## ముఖ్య అతిథి ఏడి శ్రీనివాసరెడ్డి



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 20 ఆదివారం ఓదెల మండలం, నాంసంపల్లె గ్రామానికి చెందిన పెనుకుల కొమురయ్య 2022 సంవత్సరం లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో ఓజ్జా శ్రీనివాస్ , భిక్కు నాయక్ ద్వారా 21,803 పాలసీ తీసుకోవడం జరిగింది.. ఇటీవల ప్రమాదవశాత్తు పెనుకుల కొమురయ్య ప్రమాదవాష్యత్తు మరణించాడు దీనికి గాను ఆక్సిడెంటల్ క్లెయిమ్ కింద నామిని ఆయన భార్య కి 6,84,000/- విలువైనా భీమా చెక్కు ను మారుతి ఫంక్షన్ హాల్ లో ఈ డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా అందజేయడం జరిగింది. దీనితో పాటు 134 నెలల పాటు నెలకు ?3,000/- చొప్పున పెన్షన్, మొత్తం ?4,02,000/-, అందించబడుతుంది. దీంతో మొత్తం బీమా ప్రయోజనం ?10,86,000/- అందించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఈడి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక భద్రత ను అందించడంలో బీమా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని , బీమా కుటుంబానికి ఎంతో ధీమా అని అన్నారు ఈ కార్యక్రమంలో ,ఏ జి ఎం రాకేష్ డి ఎం శివ కుమార్ , డి ఓలు, మాజీ సర్పంచ్ గుండేటి మధు, కర్రే కుమారస్వామి, ఓజ్జే శ్రీనివాస్ సుమలత, ఎండి షబ్బీర్, సేల్స్ ఆఫీసర్స్ రవీందర్ రెడ్డి, అనగంటి శ్రీనివాస్, అరవింద్, శ్రీనివాస్,వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్న స్వామి, పూర్ణచందర్ నర్సయ్య, రాజు మూడోతుల శ్రీనివాస్, మూడోతుల సదయ్య, కనికి రెడ్డి సూర్యనారాయణ, మల్లేశం ఎగ్జిక్యూటివ్స్ : మహేందర్, సలుపాల ప్రశాంత్, సాయి, హరీష్ మారుతీ, శేఖర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన స్థలాన్ని పర్యవేక్షించిన కౌటాల సీఐ, ఎస్ఐలు



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 20: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లి గ్రామపంచాయితీ వద్ద వరద నది ఒడ్డున గణేష్ నిమజ్జన స్థలాన్ని సాయంత్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సంతోష్ కుమార్, ఎస్ఐ కె. సతీష్ పర్యవేక్షించారు. తక్కువ లోతు ఉన్న ప్రాంతంలో ప్రశాంతంగా నిమజ్జనం చేయాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థుడు గావుడె హనుమంతు, హిందూవాహిని జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్ములె దత్తు పటేల్, బడగె సుధీర్, రోహిణె సునీల్, రోహిణె రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు తక్షణమే ఉద్యోగాలు కల్పించాలి

## ఉద్యమ కళాకారుల డిమాండ్....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 20: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం లో ఉద్యమ నిరుద్యోగ కళాకారులు ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు ఉద్యోగాలు ప్రకటించలేదని కొమరం భీమ్ జిల్లా కళాకారులు మండిపడ్డారు. శాసనసభలో కళాకారుల ఉద్యోగాల విషయంలో హామీ ఇచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే మేనిఫెస్టోలోని జీవో ప్రకారం ఉద్యోగాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రవీంద్రభారతిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు డోంగ్రి సంతోష్, జిల్లా అధ్యక్షుడు మేడి కార్తీక్, రామిళ్ల రమేష్, దుర్గం సమ్మక్క, గాధమళ్ళ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధికి కృషి

## మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..



**మహేశ్వరం, సెప్టెంబర్ 20, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** కాలనీల అభివృద్ధికి దశల వారీగా కృషి చేయడం జరుగుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గం పరిధిలోని హరితపురి కాలనీ, సాయి హోమ్ సిటీ, సివిల్ కోర్టు కాలనీ, గుర్రం గూడా, రోమా ఎన్ క్లేవ్, బడంగ్ పేట్ లో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. వివిధ కాలనీలో మంచినీటి ఎద్ద డి తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. పెండింగ్ రోడ్లను వెంటనే పూర్తి చేయాలని ఆమె సూచించారు. కాలనీల అభివృద్దే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# అత్యవసర సిజేరియన్‌తో శిశువుకు పునర్జన్మ

## ఆసిఫాబాద్ జీజీహెచ్ లో వైద్యుల సకాల స్పందన...





**పోరు తెలంగాణ సెప్టెంబర్ 20: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** ఆసిఫాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జి జి హెచ్)లో వైద్యులు అత్యవసరంగా స్పందించి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ఓ శిశువును కాపాడారు. శిశువు పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో వైద్యులు వెంటనే ఆపరేషన్ నిర్వహించి సురక్షిత ప్రసవం చేశారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి తల్లి, శిశువుకు అవసరమైన చికిత్స అందించారు. ప్రస్తుతం శిశువును వైద్యుల పర్యవేక్షణలో ఉంచి అవసరమైన వైద్యం అందిస్తున్నారు. అత్యవసర సమయంలో వైద్య బృందం వేగంగా స్పందించి శిశువును కాపాడటంపై కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా పారిజాత నరసింహారెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 20, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి నియమితులయ్యారు. అధిష్టానం ఈ మేరకు ఆమె పేరును ప్రకటించారు. రంగారెడ్డి జిల్లాలో ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయే మనస్తత్వం ఉన్న చిగిరింత పారిజాత నరసింహారెడ్డికి అధిష్టానం ఆమె పేరును ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తన పేరును గుర్తించి తనను నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోనే సబ్బండ వర్గాలకు న్యాయం చేకూరుతుందని తెలిపారు. పార్టీ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆమె కోరారు.

# బాల్కొండ గ్రామపంచాయతీ పాలకవర్గం సహకారంతో స్టీల్ బ్యాంక్ ప్రారంభం



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండల కేంద్రమైన మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం సహకారంతో ప్లాస్టిక్ రహిత బాల్కొండ కార్యక్రమంలో భాగంగా 3000 స్టీల్ ప్లేట్లు, 1000 స్టీల్ గ్లాసు లతో కూడిన స్టీల్ బ్యాంక్ ప్రారంభించారు. గ్రామపంచాయతీ స్టీల్ బ్యాంక్ ద్వారా వినాయక చవితి సందర్భంగా ఇప్పటివరకు 42 యూత్ సంఘాల వారు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలకు ఉచితంగా స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు అందించారు. భవిష్యత్తులో బాల్కొండ గ్రామంలో జరిగే ఎలాంటి కార్యక్రమాలకైనా గ్రామపంచాయతీ స్టీల్ బ్యాంకు నుండే ఈ సేవలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాండ్ల రాజేష్, ఉప సర్పంచ్ రాజేందర్,వార్డు సభ్యులు పిట్ల దయాకర్,తెడ్డు సందీప్,ఫాజిల్, అతిక్ పలు యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండల కేంద్రంలో గత 36 ఏళ్లుగా విద్యారంగానికి విశిష్ట సేవలందిస్తున్న శ్రీ వెంకటేశ్వర హై స్కూల్, మదర్ థెరిసా హై స్కూల్ డైరెక్టర్ కెవి సుబ్బారెడ్డి కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ (బ్రిక్స్) ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో సంస్థ నాయకులు ఈ అవార్డును అందించారు. సుబ్బారెడ్డితో పాటు మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులకు ఈ అవార్డులు లభించాయి.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు షఫీ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నతుప్రలో కేఎల్‌ఆర్ కృషితో హైమాస్ట్ లైట్లు ప్రారంభం

## సర్పంచ్ రాజు గొల్లూరి..



**మహేశ్వరం, సెప్టెంబర్ 20, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** చిన్నతుప్ర గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను గ్రామ సర్పంచ్ రాజు గొల్లురి ప్రారంభించారు. గ్రామంలో రాత్రివేళ ప్రజలకు ఇబ్బందులు లేకుండా వీధుల్లో మెరుగైన వెలుతురు ఉండేలా హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామంలో వీధి దీపాల నిర్వహణ, అభివృద్ధి పనుల కోసం రూ.8 లక్షల బడ్జెట్ మంజూరైనట్లు సర్పంచ్ రాజు గొల్లురి తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి సహకరిస్తున్న కేఎల్‌ఆర్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. గ్రామంలో కొంతకాలంగా సమస్యగా ఉన్న వీధి దీపాల విషయంలోనూ సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వెలగని స్ట్రీట్ లైట్లను గుర్తించి వాటికి మరమ్మతులు చేయించడంతో పాటు, పట్టపగలు కూడా వెలుగుతున్న కొన్ని విద్యుత్ దీపాల సమస్యను గుర్తించి పరిష్కరించారు. దీంతో గ్రామంలో వీధి దీపాల నిర్వహణకు సంబంధించి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేశాల శేఖర్, వార్డు సభ్యులు శ్రీనివాస్, శ్రీకాంత్, రమేష్, రఘుపతి, గ్రామస్తులు సతీష్, అంజయ్య, సాయి కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# భీమారంలో ఘనంగా సాయిరాం యూత్ గణేష్ ఉత్సవ సమితి ప్రత్యేక పూజలు





**పోరు తెలంగాణ మంచిర్యాల సెప్టెంబర్ 20 :** సాయిరాం యూత్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 51వ వార్షిక మహోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం రావి చెట్టు వద్ద ఉన్న విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాల పంపిణీతో పాటు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సాయిరాం యూత్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు నిర్వహించారు

# పారిజాతకు శుభాకాంక్షల వెల్లువ



**మహేశ్వరం, సెప్టెంబర్ 20, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలుగా నియమింపబడిన బడంగ్ పేట్ మాజీ మేయర్, పిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డిని ఆదివారం గంగారం గ్రామ సర్పంచ్ మునావత్ దేవేందర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు రవి, దేవా, శ్రీనివాస్, రమేష్, జయరాం, నరేష్, హనుమంతు, రాజా, నీల్య, భాస్కర్, యాదయ్య, విజయ్ పాల్గొన్నారు.

# భీమారం ఫ్రెండ్స్ యూత్ గణేష్ మండలి వద్ద అన్న ప్రసాద వితరణ





**పోరు తెలంగాణ మంచిర్యాల సెప్టెంబర్ 20 :** భీమారం మండల కేంద్రంలో ని ఫ్రెండ్స్ యూత్ గణేష్ మండలి వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తి,శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని వారి వారి కోరికలు తీరాలని ఆ విఘ్నేశ్వరుని ప్రార్థించారు.ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ,ఆగణనాథని కృపా,కటాక్షం వల్ల ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో,ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందపు వెలుగులు నింపాలని ఆ ఏకదంతున్నీ ప్రార్థించారు.

# తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య భద్రాచలం డివిజన్లో పర్యటన





**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ – పినపాక నియోజకవర్గం ప్రతినిధి–వల్లెపోగు రాము)భూర్గంపహాడ్ సెప్టెంబర్ 20:–** ఏజెన్సీ ఏరియాలోని గిరిజన రైతులు మరియు రెవెన్యూ కు సంబంధించిన భూ సమస్యలకు పరిష్కరించడానికి తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావడం జరిగిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. ఆదివారం నాడు సాయంత్రం భద్రాచలం డివిజన్ పర్యటనకు వచ్చిన ఆయనను భూర్గంపాడు మండలం సారపాక బిపిఎల్ గెస్ట్ హౌస్ లో సాంఘిక సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. సోమవారం నాడు ఆయన ఉదయం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం పలు కార్యక్రమాలలో పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి రాంబాబు, పిఎంఆర్సి ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, డీఎస్సీడీవో శ్రీలత, ఏ ఎస్ డబ్ల్యూ ఓ హనుమంతరావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ ఎంపికల్లో మెరిసిన కాగజ్‌నగర్ క్రీడాకారులు

జిల్లా స్థాయి బాక్సింగ్ సెలక్షన్లు విజయవంతం....




**పోరు తెలంగాణ సెప్టెంబర్ 20: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ సిరిసిల్క్ ఎఫ్ కాలనీలోని ముత్తు బాక్సింగ్ క్లబ్‌లో జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపికలు విజయవంతంగా జరిగాయి. జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. మధు, చైర్మన్ శివకుమార్ నాయర్, వైస్ ప్రెసిడెంట్ మోహన్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికలకు ఎస్ఐలు యాదవ్ గిరి, రమణ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను అభినందించారు. ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎ.వి. రామ్మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. శేఖర్ యాదవ్ మరియు కోచ్‌లు గిరి, శివానంద్, సాయి కుమార్ తదితరులు ఎంపికలను నిర్వహించారు.

# కనబడుట లేదు

**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఓదెల మండల కేంద్రము లోని కేజీబీవీ హాస్టల్ నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న బాలిక/విద్యార్థిని కానరాకుండా పోయినట్లు పోత్కపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైందనీ ఎస్సై సనత్ రెడ్డి తెలిపారు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తేదీ 20-09-2026 న ఉదయం 03:40 గంటల నుండి 09:00 గంటల మధ్య వ్యవధిలో కేజీబీవీ హాస్టల్ ఆవరణ నుంచి ఈ బాలిక కానరాకుండా పోయింది. ఉదయం 03:40 గంటలకు స్నానానికి వెళ్తుండగా చివరిసారిగా చూశారని, ఉదయం 09:00 గంటలకు టిఫిన్ సమయంలో చూడగా బాలిక కనిపించలేదని ఉపాధ్యాయులు తెలిపారు.

# భీమారం బీసీ కాలనీ శ్రీ రామా యూత్ గణేష్ మండలి వద్ద అన్నదానం





**పోరు తెలంగాణ, మంచిర్యాల, సెప్టెంబర్ 20 :** భీమారం మండల కేంద్రంలో ని బీసీ కాలనీ శ్రీరామ యూత్ గణేష్ మండలి వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తి,శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని వారి వారి కోరికలు తీరాలని ఆ విఘ్నేశ్వరుని ప్రార్థించారు.ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ,ఆగణనాథని కృపా,కటాక్షం వల్ల ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో,ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందపు వెలుగులు నింపాలని ఆ ఏకదంతున్నీ ప్రార్థించారు.

# ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులకు ఘన సన్మానం

బండి లక్ష్మణ్ నివాసంలో ఆత్మీయ స్వాగతం.. పూలమాలలు, శాలువాలతో సత్కారం





**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 20(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, నేనావత్ రాంబాబు నాయక్‌లకు ఆదివారం ఘనంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణానికి చెందిన ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర నాయకుడు, ప్రముఖ విద్యావేత్త బండి లక్ష్మణ్ నివాసానికి కమిషన్ చైర్మన్, సభ్యులు విచ్చేసిన సందర్భంగా కుటుంబ సభ్యులు వారికి సాదర స్వాగతం పలికారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బండి లక్ష్మణ్ మాట్లాడుతూ.. తమ ఆహ్వానాన్ని మన్నించి తన నివాసానికి విచ్చేసి కుటుంబ సభ్యులను ఆశీర్వదించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, నేనావత్ రాంబాబు నాయక్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. వారి రాక తమ కుటుంబానికి ఎంతో ఆనందాన్ని, గౌరవాన్ని కలిగించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం కమిషన్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో బండి లక్ష్మణ్ కుటుంబ సభ్యులతో పాటు పలువురు ప్రముఖులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# పాల్వంచ వద్ద ఘోర ట్రాక్టర్ ప్రమాదం

అదుపుతప్పి ట్రాక్టర్ నుంచి కిందపడిన యువకుడు.. టైరు మీదుగా వెళ్లడంతో దుర్మరణం

**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 20(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** పాల్వంచ మండల పరిధిలో ఆదివారం ఉదయం జరిగిన ఘోర ట్రాక్టర్ ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. బూర్గంపాడు మండలం దబ్బతోక గ్రామానికి చెందిన సున్నం శివాజీ (25) సీతారామసాగర్ ప్రాజెక్టులో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. సెప్టెంబర్ 20న ఉదయం సుమారు 5 గంటల సమయంలో పాల్వంచలోని శివానగర్ నుంచి తన అన్న సున్నం శ్రీకాంత్‌కు చెందిన లిట్రాక్టంY (TG 28 CTR 0473) లిను తీసుకుని స్వగ్రామానికి బయలుదేరాడు. ఉదయం 6 గంటల ప్రాంతంలో పాండురంగాపురం గ్రామ శివారుకు చేరుకున్న సమయంలో ట్రాక్టర్ అదుపుతప్పడంతో శివాజీ కిందపడిపోయాడు. అదే సమయంలో ట్రాక్టర్ టైరు అతడిపై నుంచి వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం ట్రాక్టర్ రహదారి పక్కన ఉన్న చెట్టును ఢీకొని నిలిచిపోయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు తాటి విజయ్, సోలం సారయ్య వెంటనే స్పందించి తీవ్రంగా గాయపడిన శివాజీని బైక్‌పై పాల్వంచలోని శిరీష ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మార్గమధ్యలోనే శివాజీ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి అన్న సున్నం శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాల్వంచ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పిడుగు పడి రెండు ఆవులు మృతి





**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ– పినపాక నియోజవర్గ ప్రతినిధి–వల్లెపోగు రాము) భూర్గంపాడు సెప్టెంబర్ 20:–** రాత్రి కురిసిన భారీ వర్షం గాలి వాన కలిసి రావటం వల్ల బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ గ్రామపంచాయతీలో ఉర్ల దాస్పాడు గ్రామానికి చెందిన రెండు ఆవులు పిడుగు పడి చనిపోవడం జరిగింది ఆ పశువుల యజమానులు గుండి దేవయ్య, మడకం విరమయ్య, రెండు ఆవులు ఖరీదు సుమారు 60 నుండి 70.000 వరకు ఖరీదు ఉంటుందని వారికి నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు ఆ కుటుంబం ఆదివాసి గిరిజన కుటుంబం ఆర్థికంగా పశువులపైనే ఆధారపడి ఉంటారు కాబట్టి వారికి నష్టం లేకుండా నష్టపరిహారం ప్రభుత్వం అధికారులు కట్టించాలని ఈరోజు పోస్టుమార్టం కూడా బంజర పశు వుల డాక్టర్ పోస్టుమార్టం చేయడం కూడా జరిగింది అందుకు అధికారులు వెంటనే దానికి సంబంధించిన రిపోర్టు రాసి ప్రభుత్వం దృష్టికి పంపించి వారికి ఆర్థికంగా సాయం అందించాలని కోరుతున్నాం

# భద్రాచలం డివిజన్లో ఎస్సీ ఎస్టీ చైర్మన్ పర్యటనలి



**భద్రాచలం సెప్టెంబర్ 20 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** ఏజెన్సీ ఏరియాలోని గిరిజన రైతులు మరియు రెవెన్యూ కు సంబంధించిన భూ సమస్యలకు పరిష్కరించడానికి తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావడం జరిగిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తెలిపారుఆదివారం నాడు సాయంత్రం భద్రాచలం డివిజన్ పర్యటనకు వచ్చిన ఆయనను బిపిఎల్ గెస్ట్ హౌస్ లో సాంఘిక సంక్షేమ శాఖ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు.సోమవారం నాడు ఆయన ఉదయం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం పలు కార్యక్రమాలలో పాల్గొంటారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి రాంబాబు, పిఎంఆర్సి ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, డీఎస్సీడీవో శ్రీలత, ఏ ఎస్ డబ్ల్యూ ఓ హనుమంతరావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి రద్దు: జిల్లా కలెక్టర్ అంకిత్

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సమీక్ష సమావేశం నేపథ్యంలో నిర్ణయం

ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావొద్దు: కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం సెప్టెంబర్ 20 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఐదుగురు సభ్యుల బృందం ఈ నెల 21న జిల్లాలో పర్యటించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీలు, భూ సమస్యలు, ఆర్ఓఆర్ అమలు తదితర అంశాలపై జిల్లా అధికార యంత్రాంగంతో సమీక్ష సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో, ప్రతి సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని (సోమవారం) రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. కమిషన్ సమీక్ష సమావేశానికి జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు . కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి, సోమవారం నాడుప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు.

# చల్లా గోదాములలో ఘనంగా రుద్ర సహిత లక్ష్మీ గణపతి హోమం



**పోరు తెలంగాణ నెక్కొండ, సెప్టెంబర్ 20 :** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నెక్కొండలోని చల్లా గోదాములలో ఉన్న స్వయంభూ గణపతి ఆలయ ప్రాంగణంలో ఆదివారం లక్ష్మీ గణపతి హోమం శాస్త్రోక్తంగా వైభవంగా జరిగింది. మొదటగా స్వయంభూ గణపతికి వివిధ రకాల పండ్లు, మంగళ ద్రవ్యాలు, పంచామృతాలతో విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి విభిన్న పదార్థాలను నైవేద్యంగా సమర్పించారు. మండపంలో లక్ష్మీ గణపతి హోమంతో పాటు రుద్ర సహిత గణపతి హోమాన్ని, పురుష సూక్త, శ్రీ సూక్త, మన్యు సూక్త, మరియు దేవి సూక్తములతో హవనాన్ని వేదోక్తంగా నిర్వహించారు. వరసిద్ధి వినాయక మండపంలో కూడా ప్రత్యేక పూజలు జరిపారు.ఆలయ అర్చకులు బివియన్ శాస్త్రి, వేద పండితులు పవిత్రన్ శర్మ,వేద జ్యోతిష పండితులు బూర్గుపల్లి శ్రవణ్ శాస్త్రి, వరప్రసాద్ శర్మలు ఈ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు. చల్లా గోదాముల యజమానులు లింగారెడ్డి – ఆండాలు దంపతులు, చల్లా శ్రీనివాసరెడ్డి – రమాదేవి , అరుణాదేవి దంపతులు, రమేష్ చందర్ రెడ్డి అపర్ణ దంపతులు, వారి కుటుంబ సభ్యులు స్వయంగా పాల్గొని అభిషేక, పూజ, హోమ, అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం లో గోదాముల మేనేజర్ రమేష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, రఘోత్తం రెడ్డి, సుబ్బారెడ్డి, రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, తాటిపల్లి శివకుమార్, దేవనబోయిన వీరభద్రయ్య , సుధా మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుడా కాలనీ గణేష్ వద్ద ఒమేగా పి ఆర్ కె హాస్పిటల్ ఫ్రీ హెల్త్ క్యాంప్




**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 20**శేర్లింగంపల్లి పరిధిలోని హుడా కాలనీలో కూడా గణేష్ ఉత్సవ కమిటీ వారు గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్నారు . అందులో భాగంగా ఈరోజు గణేష్ మండపం వద్ద ఒమేగా పిఆర్కె హాస్పిటల్ వారు ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించారు,ఈ క్యాంప్ కి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి వారి యొక్క హెల్త్ కు సంబంధించిన బిపి,షుగర్, ఈసీజీ,వంటి చికిత్సలు చేయించుకొని ఆ గణనాధుని సేవలో హెల్త్ క్యాంపు నిర్వహించినందుకు,అందరూ సంతోషంగా వ్యక్తం చేశారని కమిటీ వారు తెలిపారు ఒమేగా హాస్పిటల్ నుండి. ఈ కార్యక్రమానికి వచ్చిన జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జీవన్ సాయి హాస్పిటల్ సిబ్బంది కృష్ణ సందీప్ లకు కమిటీ తరపునుండి వారికి శాలువాలు వేసి సత్కరించారు, దుర్గా నరేందర్, ఆకాష్ గౌడ్, శ్రీనివాస్,ధీరజ్, రవిశంకర్, విజయ్, గణేష్, రోహిత్, భాను,చందర్,వసంత్,భరత రాజ్ కృష్ణ గౌరీ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# కిసాన్ నగర్ గ్రామ పద్మశాలి గణేష్ మండపం వద్ద రంగవల్లిక కార్యక్రమం



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో పద్మశాలి గణేష్ మండపం వద్ద మహిళల రంగవల్లిక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు రంగవల్లికలో పాల్గొని అలరించారు.న్యాయ నిర్ణేతలుగా సుమలత,లహరి లు వ్యవహరించారు. మొదటి బహుమతిని గుండుక సుకన్య,రెండవ బహుమతి దీకొండ లావణ్య,మూడవ బహుమతి అల్వాల రేణుక లు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మ్యాక నరేందర్, ఉపాధ్యక్షుడు చిలువేరీ మోహన్, ప్రధాన కార్యదర్శి జిందం రాజు,సలహాదారుడు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి గొంతు నులిమి దారుణ హత్య బంగారు ఆభరణాలు అపహరణ!

తుర్రంవారిగూడెంలో దారుణం.. అశ్వాపురం మండలంలో తీవ్ర కలకలం

అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా పడి ఉన్న జర్పుల సువాలి (60)

ఒంటిపై ఉన్న బంగారు నగలు మాయం.. దోపిడీ దొంగల పనేనా?

ఘటనా స్థలాన్ని పరిశీలించి క్లూస్ సేకరించిన పోలీసులు.. నిందితుల కోసం ముమ్మర గాలింపు

**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ- పినపాక నియోజకవర్గం ప్రతినిధి-వల్లెపోగు రాము)అశ్వాపురం సెప్టెంబర్ 20 :**-వృద్ధురాలిని అతి కిరాతకంగా గొంతు నులిమి హత్య చేసి, ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను దోచుకెళ్లిన దారుణ ఘటన అశ్వాపురం మండలంలో తీవ్ర కలకలం రేపింది. మండల పరిధిలోని తుర్రంవారిగూడెం గ్రామానికి చెందిన జర్పుల సువాలి ఆదివారం అనుమానాస్పద పరిస్థితుల్లో విగతజీవిగా పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. గుర్తుతెలియని దుండగులు ఆమె గొంతు నులిమి ప్రాణాలు తీసి, ఒంటిపై ఉన్న బంగారు నగలను అపహరించుకుపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ?స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వృద్ధురాలు ఒంటరిగా ఉండటాన్ని గమనించిన దుండగులు పథకం ప్రకారమే ఇంట్లోకి చొరబడి ఉంటారని భావిస్తున్నారు. ఆమె ప్రతిఘటించే ప్రయత్నం చేయడంతో గొంతు నులిమి ఊపిరాడకుండా చేసి చంపేసి ఉంటారని భావిస్తున్నారు. అనంతరం ఆమె ఒంటిపై ఉన్న పుస్తెలతాడు, చెవిదిద్దులు తదితర బంగారు ఆభరణాలను లాక్కొని అక్కడి నుంచి దుండగులు పరారయ్యారు. గ్రామంలో ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే వాతావరణంలో ఈ దారుణ హత్య జరగడంతో గ్రామస్థులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు.?సమాచారం అందుకున్న వెంటనే అశ్వాపురం పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. హత్య జరిగిన తీరు, ఘటనా స్థలంలో



వేలిముద్రలు, ఇతర కీలక ఆధారాలను సేకరించేందుకు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంను రప్పించారు. పాత నేరస్థుల పనేనా? లేక తెలిసిన వారే నగలకు ఆశపడి ఈ ఘాతుకానికి పాల్పడ్డారా? అన్న కోణాల్లో పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పక్కదారికి కుట్ర




**పోరు తెలంగాణ నెక్కొండ సెప్టెంబర్ 20** : తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పక్కదారి పట్టించడానికి అధికార విపక్ష ప్రతిపక్ష పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. నర్సంపేట లోని పార్టీ కార్యాలయంలో నేడు డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు అధ్యక్షతన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ప్రజా సమస్యలు చర్చించకుండా ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తీర్చే వైపు ఆలోచన చేయకుండా పరస్పర ఆరోపణలు సవాలు ప్రతి సవాళ్లతో కాలం వెళ్లబోస్తు న్నారని అన్నారు. ఇది పాలకవర్గ పార్టీలు అనుకోని రాష్ట్ర ప్రజానీకాన్ని చులకన చేయటమే ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని అన్నారు అధికార పార్టీకి మూడు సంవత్సరాల తర్వాత ప్రతిపక్ష నాయకుల భూముల విషయం గుర్తొచ్చిందా అని ఆయన ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ తమ తప్పులు తప్పిపుచ్చుకోవడానికి అధికార పార్టీ మీద ఆరోపణలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంటు కోతలు పెరిగి నివాస ప్రాంతాలలో ముఖ్యంగా పట్టణాలు గ్రామాలలో కరెంటు ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో తెలియని అయోమయ స్థితి నెలకొంది అన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత కరెంటు మాటలు నీటి మీద రాత లాగా మారాయని ఆరోపించారు. కరెంటు కోతలతో చిన్న తరహా పరిశ్రమలు షాపులు ఇతరులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రైతాంగం కరెంటు కోతలకు తీవ్ర ఇబ్బందులు పడుతుందని తెలియజేశారు. కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన కరువు నెలకొని ఉందని రైతాంగం పెట్టుబడి పెట్టిన ఖర్చులు రాలేని పరిస్థితితో దిక్కుతో పట్టణాలకు వలస పోతున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ బలజాతి కంపెనీల కోసం సామాన్య ప్రజానీకం పై పన్నుల భారాన్ని మోపుతుందని అందులో భాగంగా రెండు వేల పై డబ్బులు లావాదేవీలు జరిపితే ఫోన్ పే గూగుల్ పే లలో డబ్బులు వసూలు చేయటం ఎవరి ప్రయోజనాల కోసం అని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ప్రజాపోరాటాల తో తగిన గుణపాఠం చెప్పక తప్పదని ఆయన హెచ్చ రించారు. ఈ సమావేశంలో మాస్ లైన్ నాయకులు కోడిసోమయ్య, మైదంపాణి కత్తుల కొమరయ్య ధారలింగయ్య, చెన్నమల ఆలోచన పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నరసింహారావు జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్ రాష్ట్ర పిడిఎస్యు గర్ల్స్ కో కన్వీనర్ అనూష జిల్లా సహాయ కార్యదర్శి అలవాల నరేష్ వినయ్ రాజు తదితరులు ఈ జనరల్ బాడీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను సమావేశం చర్చించి ఆమోదించినది.

# వినాయక చవితి నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

డీజే లకు అనుమతి లేదు....

డీజే బాక్సులు పెడితే కఠినమైన చర్యలు తప్పవు....

దహెగాం ఎస్సై సిహెచ్ రమేష్....

**పోరు తెలంగాణ సెప్టెంబర్ 20: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** రాష్ట్రంలో వినాయక చవితి వేడుకలను పురస్కరించుకుని ప్రజలందరికీ దహెగాం మండల పోలీస్ స్టేషన్ లోని ఎస్ ఐ సిహెచ్ రమేష్ ముందస్తు శు భాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి నిమజ్జన వేడుకల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు కీలక సూచనలు, విజ్ఞప్తులు చేశారు.

**డీజేల నిబంధనలు**

రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా కూడా డీజేల ఏర్పాటుకు అనుమతులు లేవని, కేవలం రెండు బాక్సులకు మాత్రమే




అనుమతి ఇవ్వడం జరిగిందని, ఆ నిబంధనల ప్రకారమే ఊరేగింపు పూర్తి చేసుకోవాలని మండలంలోని అన్ని గ్రామాలలోని వినాయకుల మండపాల నిర్వాహకులకు స్పష్టం చేశారు.

**రవాణా జాగ్రత్తలు**

ఊరేగింపు వెళ్లే మార్గాల్లో రోడ్ల పరిస్థితిని ముందుగానే పరిశీలించుకోవాలని సూచించారు.

**విద్యుత్ భద్రత**

విగ్రహాల ఊరేగింపు మార్గాల్లో కరెంట్ వైర్లు, ఇళ్లపైకి వెళ్లే విద్యుత్ తీగలతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**నిమజ్జన భద్రత**

నిమజ్జన సమయంలో ఎలాంటి ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోకుండా లేదా విగ్రహాల కింద పడిపోకుండా ముందే అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. నిమజ్జన బందోబస్తును పకడ్బందీగా అమలు చేయడం జరిగిందని, పోలీస్ పెట్రోలింగ్ మరియు నిమజ్జన స్థలం వద్ద బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిమజ్జనోత్సవం ప్రశాంతంగా ముగిసేలా తగు చర్యలు తీసుకున్నామని, ప్రజలందరూ ఈ విషయంలో పోలీసులకు సహకరించి పద్ధతిగా వేడుకలు జరుపుకోవాలని ఎవరు కూడా ఊరేగింపులో మద్యం సేవించి రాకూడదని భక్తిశ్రద్ధలతో పూజలతో ఊరేగింపి నిమజ్జనం చేయాలని దహెగాం మండలం లోని అన్ని గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఈ టిప్స్ పాటిస్తే.. మీ బైక్ మైలేజ్ ఊపు అందుకుంటుంది..














మైలేజ్ అనేది ఆటోమొబైల్ యొక్క ముఖ్యమైన పనితీరు సూచిక, ఇది నిర్దిష్ట మొత్తంలో ఇంధనంతో ప్రయాణించగల దూరాన్ని నిర్ణయిస్తుంది. అందువల్ల, మీ బైక్ మైలేజీని మెరుగుపరచడానికి కొన్ని పద్ధతులను అనుసరించడం సాధన చేయడం తప్పనిసరి. కొత్త లేదా సెకండ్ హ్యాండ్ ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేసేటప్పుడు మైలేజీ అనేది బలమైన నిర్ణయం తీసుకునే అంశం. తక్కువ మైలేజ్ బైక్ యొక్క విలువను తగ్గిస్తుంది, అది ఎంత ఖరీదైనది లేదా ఆకర్షణీయంగా ఉండవచ్చు.

మీ బైక్‌ను లిమిట్ వేగంతో నడపండి: మీ బైక్ మైలేజీని పెంచడానికి ముఖ్యమైన ప్రాథమిక పద్ధతుల్లో ఒకటి ర్యాష్ డ్రైవింగ్‌ను నివారించడం. 30% నుండి 50% వరకు స్థిరమైన వేగంతో మీ బైక్‌ను నడపడం. స్థిరమైన వేగాన్ని నిర్వహించడం వలన మీరు అధిక మైలేజీని సాధించడంలో సహాయపడుతుంది.

1 / 8

ప్రత్యక్ష సూర్యకాంతిలో మీ వాహనాన్ని పార్కింగ్ చేయవద్దు: మీ వాహనాన్ని ప్రత్యక్షంగా, కఠినమైన సూర్యకాంతిలో ఎప్పుడూ పార్క్ చేయకండి, ఇది ఇంధనం యొక్క బాష్పీభవనానికి దారి తీస్తుంది, ఇది మైలేజీని తగ్గిస్తుంది.

2 / 8

మీ వాహనం రెడ్ సిగ్నల్ దగ్గర ఉన్నప్పుడు ఇంజిన్‌ను ఆఫ్ చేయండి: మీరు రెడ్ సిగ్నల్ వద్ద ఇరుక్కుపోయి ఉంటే లేదా ఎవరైనా వేచి ఉంటే ఇంజిన్ ఆఫ్ చేయండి. ఇంజిన్ ఆన్‌లో ఉన్నప్పటికీ నిష్క్రియ స్థితిలో బైక్ తక్కువ ఇంధనాన్ని వినియోగిస్తుంది. అయితే మీరు ఇంధన వినియోగాన్ని పూర్తిగా తొలగించవచ్చు. ఇంజిన్‌ను ఆఫ్ చేయడం ద్వారా ఇంధనాన్ని ఆదా చేయవచ్చు.

3 / 8

మంచి నాణ్యమైన ఇంధనాన్ని వాడండి: మీ బైక్ నాణ్యమైన ఇంధనంతో నింపబడిందని నిర్ధారించుకోండి. ఇది ఇంజిన్ మంచి స్థితిలో ఉందని నిర్ధారిస్తుంది మరియు దాని సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.

4 / 8

టైర్ ఒత్తిడిని తనిఖీ చేయండి: మీ వాహనం యొక్క టైర్ ఒత్తిడిని క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. మైలేజ్ విషయానికి వస్తే టైర్ ప్రెజర్ ముఖ్యంగా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. తక్కువ టైర్ ప్రెజర్ ఇంజిన్‌పై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. మైలేజీని తగ్గిస్తుంది. అందువల్ల మీరు టైర్ ఒత్తిడిని వాంఛనీయ స్థాయిలలో నిర్వహించారని నిర్ధారించుకోండి.

5 / 8

మీ బైక్‌ను సరైన గేర్‌లో నడపండి: మీ బైక్‌ను తక్కువ గేర్‌లో ఎక్కువ వేగంతో ఎక్కువసేపు నడపవద్దు. మీరు వాంఛనీయ స్థాయిల కంటే ఎక్కువ వేగం కోసం తక్కువ గేర్‌ని ఉపయోగిస్తుంటే అది మీ ఇంధనాన్ని త్వరగా తగ్గిస్తుంది. ఒక నిర్దిష్ట వేగంతో సరైన గేర్‌ను ఉపయోగించడం వలన వాంఛనీయ ఇంధన వినియోగాన్ని నిర్ధారిస్తుంది.

6 / 8

మీ బైక్‌ను క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేసుకోండి: మీ బైక్‌ను మంచి స్థితిలో ఉంచుతుంది కాబట్టి మీ బైక్‌ను క్రమం తప్పకుండా సర్వీస్ చేయండి. సమయానుకూలంగా సర్వీసింగ్ ఇంజిన్ లేదా మోటార్ సైకిల్ యొక్క ఇతర సంబంధిత భాగాలలో ఏవైనా సమస్యలను గుర్తించడంలో సహాయపడుతుంది, వాటిని వెంటనే పరిష్కరించవచ్చు. సాఫీగా నడిచే బైక్ మైలేజీని పెంచడంలో మీకు సహాయపడుతుంది.

7 / 8

ఇంజిన్ ఆయిల్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి:

# పటాకులు కాల్చేటప్పుడు ఈ 7 విషయాలు అస్సల మర్చిపోవద్దు.. లేకపోతే..



దీపావళి అనేది ఆనందాల పండుగ. కొంచెం జాగ్రత్త ఉంటే మీరు దానిని మరింత ప్రత్యేకంగా చేసుకోవచ్చు. ముఖ్యంగా పిల్లలు పటాకులు కాల్చే సమయంలో 7 విషయాలు తప్పక గుర్తుంచుకోవాలి. లేకపోతే సరదా కాస్త పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉంది. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.. దీపావళి అంటే దీపాల వెలుగులు, స్వీట్లు, ముఖ్యంగా టపాసుల సందడి. ఈ దీపాల పండుగ అంటే పిల్లలకు చెప్పలేనంత సంతోషం. వారు ఉత్సాహంగా క్రాకర్లు పేల్చడానికి ఇష్టపడతారు. ముఖ్యంగా పిల్లలు బాణసంచా కాల్చే విషయంలో, జాగ్రత్తలు పాటించడం చాలా అవసరం. చిన్నపాటి అజాగ్రత్త కూడా తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తుంది. కాబట్టి ఈ దీపావళికి మీరు మీ పిల్లలతో టపాసులు కాల్చడానికి సిద్ధమవుతున్నప్పుడు, ఖచ్చితంగా గుర్తుంచుకోవాల్సిన 7 ముఖ్యమైన భద్రతా నియమాలను ఇక్కడ తెలుసుకుందాం.

**మీరు పాటించాల్సిన 7 నియమాలు:**

పెద్దల పర్యవేక్షణ ముఖ్యం: పిల్లలను ఎప్పుడూ ఒంటరిగా టపాసులు కాల్చడానికి అనుమతించవద్దు. ఉత్సాహంలో వారు తప్పులు చేసే అవకాశం ఉన్నందున, ఎల్లప్పుడూ వారి పక్కన ఒక పెద్దవారు ఉండేలా చూసుకోండి. సరదా ఒక్కోసారి పెద్ద ప్రమాదానికి దారతీస్తుంది. సరైన ప్రదేశం: మండే వస్తువులు, ఎండిన ఆకులు, గడ్డి లేదా బట్టలు లేని బహిరంగ ప్రదేశంలో మాత్రమే బాణసంచా కాల్చండి. బాల్కనీలో లేదా ఇంటి లోపల పేల్చడం చాలా ప్రమాదకరం. ఖాళీ పొలం లేదా ఖాళీ స్థలం ఉత్తమ ఎంపిక. నీరు ఇసుక: అవాంఛనీయ ప్రమాదాలను నివారించడానికి ఒక బకెట్ నిండా నీరు.. అలాగే ఇసుకను సిద్ధంగా ఉంచుకోవడం తప్పనిసరి. నిప్పురవ్వలు లేదా చిన్న మంటలు సంభవించిన వెంటనే వాటిని ఆర్పివేయడానికి ఇవి ఉపయోగపడతాయి. మంచి దుస్తులు: టపాసులు కాల్చేటప్పుడు పిల్లలకు నైలాన్ లేదా సింథటిక్ బట్టలు కాకుండా త్వరగా మంటలను అంటుకోని కాటన్ దుస్తులు, కొద్దిగా బిగుతుగా ఉండేవి ధరించండి. స్కార్ఫ్‌లు లేదా వదులుగా ఉండే దుస్తులు మంటలను అంటుకునే ప్రమాదం ఉంది. దూరం పాటించండి: బాణసంచా కాల్చేటప్పుడు లేదా బిగ్గరగా పేలే క్రాకర్లు కాల్చేటప్పుడు పిల్లలను ఎల్లప్పుడూ సురక్షితమైన దూరంలో ఉంచండి. చిచ్చుబుడ్లు వంటి చిన్న బాణసంచా విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి. నాణ్యమైన క్రాకర్లు: చౌకైన, స్థానిక లేదా నాణ్యత లేని క్రాకర్లను కొనకుండా ఉండండి. మంచి, విశ్వసనీయ దుకాణాల నుండి మాత్రమే కొనుగోలు చేయండి. నాణ్యమైన క్రాకర్లు సురక్షితంగా పేలి, ప్రమాదాల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మిగిలిపోయిన క్రాకర్లు: పూర్తిగా కాల్చని లేదా మిగిలిపోయిన క్రాకర్లను గమనించకుండా వదిలివేయవద్దు. అవి తరువాత మంటలు అంటుకునే ప్రమాదం ఉంటుంది. వాటిని నీటిలో నానబెట్టడం ద్వారా లేదా ఇసుకలో పాతిపెట్టడం ద్వారా మాత్రమే పారవేయండి. ఈ నియమాలను పాటించడం ద్వారా మీరు, మీ పిల్లలు సురక్షితంగా, సంతోషంగా దీపావళి పండుగను ఆస్వాదించవచ్చు.

# ఆపరేషన్ టైంలో డాక్టర్స్.. ఈ రంగు దుస్తులనే ఎందుకు ధరిస్తారో తెలుసా? అసలు కారణం ఇదే..



మీరు హాస్పిటల్‌కు వెళ్లినప్పుడు అక్కడ ఆపరేషన్ థియేటర్‌లో వైద్యులు,నర్సులు ఎక్కువగా గ్రీన్ లేదా బ్లూ కలర్ దుస్తులు ధరించడం ఎక్కువగా చూసి ఉంటారు. కానీ వారు ఎప్పుడూ ఇవే రంగు దుస్తువులు ఎందుకు ధరిస్తారో మీకు తెలుసా? అయితే అలసు దీని వెనక ఉన్న శాస్త్రీయ, ఆరోగ్య,సాంప్రదాయ కారణాలు ఏంటో తెలుసుకుందాం పదండి.ఆపరేషన్ సమయంలో డాక్టర్లు ఎక్కువగా కర్తాన్ని చూస్తారు. అది ఎరుపు రంగులో ఉంటుంది. మన శరీరంలోని అవయవాల్లో కూడా మొత్తం రక్ నిండి ఉంటుంది.దీంతో వాళ్లు ఎక్కువ సమయం ఎరుపు రంగునే చూడాల్సి వస్తుంది.ఈ ఎరుపురంగు వారి కళ్లపై ఒత్తిడి తెస్తుంది.అలాంటి సందర్భంలో ఆకుపచ్చ లేదా నీలం రంగులు చూడడం వల్ల కళ్లకు కాస్త విశ్రాంతి లభిస్తుంది.దీంతో వైద్యులు సూక్ష్మవస్తువులను కూడా స్పష్టంగా చూడగలుగుతారు.

**ఏకాగ్రతను పెంచడం**

కొన్ని ఆపరేషన్స్ గంటల తరబడి చేయాల్సి ఉంటుంది.అలాంటి పరిస్థితుల్లో వైద్యులు పరధ్యానంలో పడటం సహజం. ఆకుపచ్చ లేదా నీలం రంగు దుస్తులు వంటి ప్రశాంతమైన రంగులు మనస్సును రిఫ్రెష్ చేస్తాయి. ఇవి ఎక్కువసేపు దృష్టి పెట్టడంలో, పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

**లైటింగ్ ప్రభావ నియంత్రణ**

ఆపరేషన్ థియేటర్లలో చాలా తీవ్రమైన లైట్స్‌ను ఉపయోగిస్తారు.అలాంటప్పుడు డాక్టర్లు తెల్లటి దుస్తులు ధరిస్తే, ఆ కాంతి ప్రతిబింబించి కళ్ళపై ఎఫెక్ట్ పడుతుంది.అలా పండకుండా ఆకుపచ్చ, నీలం రంగు దుస్తులు ధరిస్తారు. ఇవి కాంతిని రిప్లెక్ట్ చేయవు.

**పరిశుభ్రత,ఇన్ఫెక్షన్ నియంత్రణ**

ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యం. ఆకుపచ్చ లేదా నీలం రంగు దుస్తులపై ఏదైనా రక్తం లేదా మందు మరకలు ఉంటే వెంటనే కనిపిస్తాయి. ఇది వైద్య సిబ్బంది వాటిని త్వరగా శుభ్రం చేయడానికి అనుమతిస్తుంది. ఇది ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**మానసిక ప్రభావాలు ఏమిటి?**

రంగులు మన మనస్సుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. ఆకుపచ్చ ఆరోగ్యం, శాంతి భద్రతను సూచిస్తుంది. నీలం విశ్వాసం, స్థిరత్వం, ఏకాగ్రతను సూచిస్తుంది.ఆసుపత్రి వాతావరణంలో, ఈ రంగులు వైద్యులు, రోగులకు విశ్వాసాన్ని ఇస్తాయి. అలాగే ఒత్తిడిని తగ్గిస్తాయి.

**మనం చరిత్ర సంప్రదాయాన్ని పరిశీలిస్తే..**

గతంలో వైద్యులు తెల్లటి దుస్తులు ధరించేవారు. కానీ 20వ శతాబ్దంలో శాస్త్రవేత్తలు తెలుపు రంగు కళ్ళపై ఒత్తిడిని కలిగిస్తుందని కనుగొన్నారు. ఆ తర్వాత ఆకుపచ్చ, నీలం రంగు దుస్తులను ఉపయోగించే పద్ధతి ప్రారంభించారు.



## కొండెక్కిన చికెన్, కోడి గుడ్ల ధరలు సామాన్యులకు మరో షాక్ తెలుగు రాష్ట్రాల్లో కిలో చికెన్ ఎంతంటే

చికెన్ ప్రియులకు షాకింగ్ న్యూస్. తెలుగు రాష్ట్రాల్లో ధరలు పెరగుతున్నాయి. చికెన్‌తో పాటు కోడిగ్రుడ్ల ధరలు కూడా ఎగబాకుతున్నాయి. త్వరలో దసరా పండుగ రానున్న క్రమంలో ధరలు పెరగడంతో సామాన్యులు బెంబేలెత్తిపోతున్నాయి. ఇప్పటికే ఉల్లి ధరలు పెరగ్గా.. ఇప్పుడు చికెన్, గ్రుడ్ల ధరలు కూడా పుంజుకుంటున్నాయి. నాన్ వెజ్ తినేవారికి బ్యాడ్ న్యూస్. చికెన్ ధరలు కొండెక్కుతున్నాయి. గత కొద్ది రోజుల క్రితం కిలో చికెన్ రూ.230కే లభించగా.. ఇప్పుడు మళ్లీ ఆకాశాన్నంటుతున్నాయి. ఆదివారం కావడంతో చికెన్ తినేందుకు ఎక్కువ ఆసక్తి చూపిస్తుంటారు. అయితే పెరిగిన ధరలు సామాన్యులపై భారం పెంచుతోంది. శ్రావణం మాసం పూర్తయిన దగ్గర నుంచి ధరలు కొద్దికొద్దిగా పెరుగుతూ వస్తోన్నాయి. త్వరలో పండుగలు రానున్న క్రమంలో మళ్లీ పుంజుకుంటున్నాయి. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశముందని వ్యాపారులు చెబుతున్నారు. దసరా, దీపావళి వంటి పండగలు రానుండటమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో ధరలు ఎలా ఉన్నాయనేది చూద్దాం.

### తెలుగు రాష్ట్రాల్లో కిలో చికెన్ ఎంతంటే..?

హైదరాబాద్‌లో కిలో స్కిన్ లెస్ చికెన్ రూ.252 పలుకుతుండగా.. డ్రెస్సడ్ చికెన్ రూ.223, రిటైల్ లైవ్ బర్డ్ రూ.144, ఎక్స్ ఫారం లైవ్ బర్డ్ రూ.117కు లభిస్తున్నాయి. కరీంనగర్ జోన్‌లో కేజీ స్కిన్‌లెస్ చికెన్ రూ.252, డ్రెస్సడ్ స్కిన్ రూ.223, రిటైల్ లైవ్ బర్డ్ రూ.144, ఫారం దగ్గర లైవ్ బర్డ్ రూ.117 పలుకుతున్నాయి. విజయవాడ జోన్‌లో కిలో స్కిన్ లెస్ చికెన్ రూ.266, డ్రెస్సడ్ చికెన్ రూ.236, ఫారం దగ్గర లైవ్ బర్డ్ రూ.125, రిటైల్ లైవ్ బర్డ్ రూ.152 వద్ద కొనసాగుతున్నాయి.

### పెరిగిన కోడి గ్రుడ్ల ధరలు

సామాన్యుడికి అందుబాటులో ఉండే కోడిగ్రుడ్ల ధరలు కూడా భారీగా పెరిగాయి. చికెన్ ధరలతో పాటు వీటి ధరలు కూడా ఎగబాకాయి. విజయవాడలో 12 గ్రుడ్ల రిటైల్ ధర రూ.80గా ఉంది. హైదరాబాద్ జోన్‌లో 12 గ్రుడ్ల రిటైల్ ధర రూ.76గా ఉంది. మొన్నటివరకు 12 గ్రుడ్ల ధర రూ.70గా ఉండగా.. ఇప్పుడు మరింతగా పెరిగాయి. చికెన్, గ్రుడ్ల ధరలు రెండూ పెరగడం సామాన్యులకు షాక్‌గా చెప్పవచ్చు. మొన్నటివరకు కిలో చికెన్ రూ.230 వద్ద ఉండగా.. ఇప్పుడు రూ.250 నుంచి రూ.270 వద్ద పలుకుతున్నాయి. పండుగల సీజన్ రానున్న క్రమంలో ధరలు మరితం ఎగబాకనున్నాయని చెప్పవచ్చు. పౌల్ట్రీ ఉత్పత్తి, సరఫరా వ్యత్యాసాల కారణంగా వ్యాపారులు ధరలను పెంచారు. ఇప్పటికే నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు పెరిగాయి. షుగర్, వంట నూనె, గ్యాస్ ధరలు పెరిగాయి. దీంతో పాటు గత కొంతకాలంగా ఉల్లి ఘాటెక్కిస్తోంది. కిలో ఉల్లి రూ.70 పలుకుతోంది. పాల ధరలు కూడా ఇటీవల పెరిగాయి. ఎల్‌నీనో ప్రభావంతో వర్షాలు లేకపోవడంతో పంట సాగు తగ్గింది. ధరలు పెరగడానికి ఇదే కారణమవుతోంది.



## బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి షాకింగ్ న్యూస్ వారం రోజుల్లోనే కాస్త ఆగాల్సిందే

బంగారం ధరలు గత వారం రోజుల్లో భారీ పెరుగుదలను నమోదు చేశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల ప్రభావం దేశీయ బులియన్ మార్కెట్‌పై పడుతోంది. దీంతో దేశంలో కూడా పసిడి ధరలు పుంజుకుంటున్నాయి. గత వారంలో రోజుల్లో భారీగా పెరిగాయి. ఎంత పెరిగాయంటే..? గత వారం రోజుల్లో బంగారం ధరలు భారీగా పెరిగాయి. గత కొద్ది నెలలుగా తగ్గుతూ వస్తోండగా.. గత వారంలో భారీగా పెరిగాయి. అమెరికా ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ గత వారంలో వడ్డీ రేట్లను పెంచడంతో పాటు భారత్‌తో పాటు రష్యా నుంచి చమురు ఎక్కువగా కొనుగోలు చేసే ఐదు దేశాలపై 100 శాతం దిగుమతి సుంకాలు విధించే బిల్లుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకతం చేశారు. ముడి చమురు ధరలు పడిపోవడం, డాలర్ బలపడటం వంటి పరిణామాలతో వారం రోజుల్లో పసిడి ధరల్లో ఊహించని మార్పులు చోటుచేసుకున్నాయి. బంగారంతో పాటు వెండి ధరలు కూడా అమాంతం పెరుగుదలను నమోదు చేశాయి. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి ధరల ఎగబాకడానికి కారణమవుతున్నాయి. వారం రోజుల్లో బంగారం, వెండి ధరలు పెరగడానికి కారణాలేంటి? అనేది ఇప్పుడు చూద్దాం.

### వారం రోజుల్లో ఎంత పెరిగాయంటే..?

గత వారం సెప్టెంబర్ 13వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బంగారం ధరలు పెరిగాయి. సెప్టెంబర్ 13న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,41,700 వద్ద ప్రారంభమవ్వగా.. సెప్టెంబర్ 19 నాటికి రూ.1,42,850కి చేరుకుంది. వారం రోజుల్లో మొత్తం మీద రూ.1150 పెరిగినట్లయింది. 24 క్యారెట్ల విషయానికొస్తే సెప్టెంబర్ 13న రూ.1,54,850 వద్ద కొనసాగగా.. సెప్టెంబర్ 19కు రూ.1,55,840 వద్ద కొనసాగుతోంది. వారంలో రూ.990 పెరిగింది. చెన్నైలో సెప్టెంబర్ 13న 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,41,700గా ఉండగా.. 19వ తేదీ నాటికి రూ.1,42,850కి చేరుకుంది. అటు చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,54,580 నుంచి రూ.1,55,840కి పెరిగిందని చెప్పవచ్చు. దేశ రాజధాని ఢిల్లీలో సెప్టెంబర్ 13న 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,41,850 వద్ద ట్రేడవ్వగా.. సెప్టెంబర్ 19వ తేదీనికి రూ.1,43,000కి చేరుకున్నాయి. 24 క్యారెట్ల బంగారం రూ.1,54,730 నుంచి రూ.1,55,990కి పెరిగాయి.

### వెండి ధరలు ఎంత పెరిగాయంటే..?

వెండి ధరలు కూడా వారం రోజుల్లో పుంజుకున్నాయి. సెప్టెంబర్ 13న హైదరాబాద్‌లో కేజీ సిల్వర్ రూ.2.50 లక్షల వద్ద ప్రారంభమవ్వగా.. సెప్టెంబర్ 19 నాటికి రూ.2.60 లక్షల వద్ద

## ఆన్‌లైన్ ద్వారా పాన్ కార్డులోని సిగ్నేచర్ మార్చుకోవడం ఎలా..? సులువుగా ఇలా చేసుకోవచ్చు ఎలానో చూడండి

పాన్ కార్డులో వివరాలు కరెక్ట్‌గా ఉండేలా చూసుకోవడం ముఖ్య. ఎందుకంటే బ్యాంక్ అకౌంట్ తెరవడం దగ్గర నుంచి ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైల్ చేసేంతవరకు ఇది ఉపయోగపడుతుంది. చాలా పనులకు దీని అవసరం ఉండటంతో వివరాలు అప్డేట్‌గా ఉంచుకోవాలి. పాన్ కార్డులోని సిగ్నేచర్ మీరు మార్చుకోవడం ఎలా.. ఆధార్ కార్డు తర్వాత అత్యంత ముఖ్యమైన డాక్యుమెంట్ల జాబితాలో పాన్ కార్డ్ రెండో స్థానంలో ఉంటుంది. బ్యాంక్ అకౌంట్ తెరవాలన్నా, పెద్ద మొత్తంలో బ్యాంకులో నగదు డిపాజిట్ చేయాలన్నా, రుణం పొందాలన్నా, ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ దాఖలు చేయాలన్నా, స్టాక్ మార్కెట్లతో పాటు మ్యూచువల్ ఫండ్స్ వంటి వాటిల్లో పెట్టుబడులు పెట్టాలన్నా పాన్ కార్డు తప్పనిసరి. అలాగే వివిధ లావాదేవీలకు పాన్ కార్డు అవసరం. ఇదే కాకుండా ఒక గుర్తింపు ధృవీకరణ పత్రంగా కూడా ఇది ఉపయోగపడుతుంది. అందుకే ప్రతీఒక్కరికీ పాన్ అనేది తప్పనిసరి అని చెప్పవచ్చు. పిల్లల నుంచి పెద్దవారి వరకు ఎవరైనా పాన్ పొందవచ్చు. ఇక పాన్ కార్డులో మార్పులు కూడా చేసుకోవచ్చు. పాన్ కార్డుపై ఉండే సంతకాన్ని కూడా మీరు మార్చుకోవచ్చు. ఆన్‌లైన్‌లో ఎలా అప్డేట్ చేసుకోవాలని చూద్దాం.

ఆన్‌లైన్‌లో పాన్ కార్డ్ సిగ్నేచర్ మార్చుకోవడం ఎలా..?

https://tinpan.proteantech.in/services/pan/pan-index#faqs లింకుపై క్లిక్ చేయండి

ఛేంజ్, కరెక్షన్ ఇన్ పాన్ డేటా అనే ఆప్షన్ ఎంచుకోండి

పాన్ కరెక్షన్ అప్లికేషన్ నింపండి

మీ పాన్, వ్యక్తిగత వివరాలు నమోదు చేయండి

అవసరమైన ఇన్ఫర్మేషన్ మొత్తం అందించండి

అనంతరం అప్లికేషన్ సబ్మిట్ చేస్తే సరిపోతుంది

ఆ తర్వాత ఒక టోకెన్ నెంటర్ జనరేట్ అవుతుంది

ఈ-సైన్ ఆప్షన్ ద్వారా ఫొటోలు అప్ లోడ్ చేసే ఆప్షన్ ఎంచుకోండి

మీరు ఏ వివరాలు అయితే మార్చాలనుకుంటున్నారో వాటి వివరాలు నమోదు చేయండి

అనంతరం మీ కొత్త సిగ్నేచర్ అప్ లోడ్ చేయండి




అవసరమైన డాక్యుమెంట్లను సమర్పించండి

ఆ తర్వాత సర్వీస్ ఛార్జీ డిజిటల్ విధానంలో చెల్లించండి

ఆధార్ ఆథెంటికేషన్ ప్రక్రియ పూర్తి చేయండి

అప్లికేషన్ సబ్మిట్ చేస్తే అక్‌నాలెడ్జ్‌మెంట్ నెంబర్ వస్తుంది

అక్‌నాలెడ్జ్‌మెంట్ నెంబర్ ద్వారా మీరు స్టేటస్ చెక్ చేసుకోవచ్చు

సిగ్నేచర్ అప్డేట్ చేసుకోవడం ఎందుకు..?

వివిధ సేవలు పొందే సమయంలో గుర్తింపు ధృవీకరణ కోసం సిగ్నేచర్ ఉపయోగపడుతుంది. రుణాలు పొందే సమయంలో మీరే అసలైన వ్యక్తి.. కాదా అనేది గుర్తించేందుకు సహాయడపతుంది. ప్రభుత్వ సేవలు సులభతరంగా పొందటంలో యూజ్ అవుతుంది. పాన్ కార్డు జారీ చేసినప్పుడు సిగ్నేచర్ తప్పుగా పడటం లేదా అస్పష్టంగా ఉండటం వంటివి చోటుచేసుకుంటాయి. ఇలాంటి సమయంలో మీరు సులువుగా ఇంటి వద్ద నుంచే ఆన్ లైన్ ద్వారా సిగ్నేచర్ అప్డేట్ చేసుకోవచ్చు. ఈ మేరకు ఆదాయపు పన్ను శాఖ అవకాశం కల్పిస్తోంది.

## తెలుగు రాష్ట్రాలకు రైల్వేశాఖ గుడ్ న్యూస్ దసరా పండక్కి సొంతూరుకెళ్లేవారి కోసం ప్రత్యేక రైళ్లు ఈ రూట్లల్లో



దసరా, దీపావళి పండగలు రానున్న క్రమంలో రైళ్లల్లో ప్రయాణికుల రద్దీ పెరగనుంది. దీంతో రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లను ప్రకటిస్తోంది. తాజాగా 100 స్పెషల్ ట్రైన్లను ప్రకటించింది. నవంబర్ వరకు ఈ రైళ్లు అందుబాటులో ఉంటాయి. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ మార్గాల్లో ఇవి ప్రయాణించనున్నాయి. దసరా పండుగ వచ్చిందంటే చాలు... విద్య, ఉద్యోగం, వ్యాపారం కోసం ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు తమ సొంతూళ్లకు బయల్దేరుతారు. పండక్కి ఇంటికెళ్లే ప్రయాణికులతో రైళ్లు, బస్సులు కిక్కిరిసి ఉంటాయి. రద్దీ కారణంగా సొంతూరుకెళ్లాలనువారు ముందుగానే టికెట్లను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. దసరా పండక్కి రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఏకంగా 100 స్పెషల్ ట్రైన్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఇప్పటినుంచే వీటికి బుకింగ్స్ కూడా స్టార్ట్ చేస్తోంది. దసరా, దీపావళి పండుగలు రానున్న క్రమంలో భక్తుల రద్దీని అంచనా వేసి ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టనున్నట్లు రైల్వేశాఖ స్పష్టం చేసింది. ఈ రైళ్లు దేశంలోని పలు ప్రాంతాలకు కనెక్టివిటీని అందించనున్నాయి. రద్దీ ఎక్కువగా ఉండే మార్గాల్లో ఈ అదనపు సర్వీసులను తిప్పనుంది. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, అస్సాం, ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, యూపీ, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో ఈ ప్రత్యేక రైళు తిరగనున్నాయి. కాన్పూర్ సెంట్రల్-వీఎం బెంగళూరు, కాన్పూర్ సెంట్రల్-మదురై, విశాఖపట్నం-SMVT బెంగళూరు, షాలిమార్-చర్లపల్లి మార్గాల్లో రైళ్లను ప్రవేశపెట్టారు. కాన్పూర్ సెంట్రల్ మరియు వీఎం బెంగళూరు(04131) అక్టోబర్ 4 నుండి నవంబర్ 15 వరకు ప్రతి ఆదివారం అందుబాటులో ఉంటుంది. ఇదే రైలు తిరుగు ప్రయాణంలో వీఎం బెంగళూరు-కాన్పూర్ సెంట్రల్(04132) అక్టోబర్ 7 నుండి నవంబర్ 18 వరకు ప్రతి బుధవారం సర్వీసులు అందించనుంది. చర్లపల్లి-నాగర్ కోయిల్(07535) ప్రత్యేక రైలు ఈనెల 25 నుంచి అక్టోబర్ 23 వరకు ప్రతీ శుక్రవారం తిరుగుతుంది. ఈ రైలు నల్లగొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, చెన్నై ఎగ్మోర్, తిరుచిరాపల్లి స్టేషన్లలో ఆగనుంది చర్లపల్లి-శ్రీకాకుళం(07037) ట్రైన్ అక్టోబర్ 6 నుంచి నవంబర్ 24 వరకు సర్వీసులు అందించనుండగా.. తిరుగు ప్రయాణంలో శ్రీకాకుళం-చర్లపల్లి(07038) రైలు అక్టోబర్ 7 నుంచి నవంబర్ 25 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు నల్లగొండ, మిర్యాలగూడ, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ, సింహాచలం, కొత్తవలస, విజయనగరం, చిపురుపల్లి స్టేషన్లలో ఆగుతాయి. ప్రయోగరాజ్-తిరునెల్వేలి(04171) రూలు ఈ నెల 19 నుంచి అక్టోబర్ వరకు ప్రతీ శనివారం అందుబాటులో ఉంటుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు తిరునెల్వేలి-ప్రయోగ్ రాజ్ మధ్య సెప్టెంబర్ 21 నుంచి అక్టోంబర్ 12 వరకు సర్వీసులు అందించనుంది. మాణిక్ పూర్, సత్నా, కట్ని, జబల్ పూర్, ఇటార్సీ, నాగ్ పూర్, చంద్రపూర్, బల్హార్షా, సిర్పూర్ కాగజ్ నగర్, రామగుండం, వరంగల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, బోలార్ పేట, సేలం, నమక్కల్, కరూర్, దిండిగల్, మదురై, విరుదునగర్, సాత్తూల్, కోవిల్ పట్టి స్టేషన్లలో ఆగుతుంది.

## కేంద్రం ఎల్పీజీ సిలిండర్ రూల్స్ గ్యాస్ పైప్ ఖచ్చితంగా ఎన్ని ఏళ్లకు మార్చుకోవాలంటే..?



ప్రతీ ఇంట్లో గ్యాస్ సిలిండర్ అనేది తప్పనిసరి. అయితే సిలిండర్ నుంచి స్టవ్‌కు గ్యాస్‌ను సరఫరా చేయడానికి రెగ్యులేటర్, పైప్ కీలక పాత్ర పోషిస్తాయి. చాలామంది పైప్‌ను ఏళ్ల తరబడి అలాగే ఉపయోగిస్తుంటారు. పాత పైప్‌ను ఉపయోగించకూడదని రూల్స్ చెబుతున్నారు. ఎన్ని ఏళ్లకు ఒకసారి మార్చుకోవాలంటే..?

ప్రతీ ఇంట్లో తప్పనిసరిగా గ్స్?యస్ సిలిండర్ వాడుతుంటారు. ఇటీవల కేంద్రం ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ల రూల్స్‌లో అనేక మార్పులు చేస్తోంది. ఇక గ్యాస్ సిలిండర్ వాడాలంటే రెగ్యులేటర్ అనేది అవసరం. సిలిండర్ నుంచి స్టవ్‌కు గ్యాస్‌ను సరఫరా చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తోంది. అయితే చాలామంది ఏళ్ల తరబడిగా ఒకే పైప్‌ను వాడుతుంటారు. ఇలా వాడటం వల్ల అనేక ప్రమాదాలు పొంచి ఉంటాయి.



**1 / 5**

చాలామంది నాణ్యత లేని, పాతబడిన పైప్‌లను అలాగే వాడుతుంటారు. దీని వల్ల ప్రమాదాలు ఏర్పడే అవకాశముంది. ఇక ఐఎస్ఐ మార్క్ ఉన్న నాణ్యమైన పైప్‌లను మాత్రమే ఉపయోగించాలని నిపుణులు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతీ ఐదేళ్లకు ఒకసారి గ్యాస్ పైప్‌ను మార్చాలి. పైప్ జీవితకాలం 5 ఏళ్లు మాత్రమే ఉంటుంది.

**2 / 5**

5 ఏళ్ల తర్వాత పైప్ మార్చుకోవాలని రూల్స్ చెబుతున్నాయి. పైప్ పైకి బాగానే కనిపిస్తున్నప్పటికీ.. ఏళ్ల తరబడి వాడటం వల్ల లోపలి భాగం బలహీనపడి ఉండొచ్చు. పాత పైప్‌ల వల్ల గ్యాస్ లీకేజీ సమస్యలు తలెత్తుతాయి. గ్యాస్ లీకైనప్పుడు పెద్ద ఎత్తున మంటలు చెలరేగి సిలిండర్ పేలుతుంది. దీని వల్ల మీ ఇంటితో పాటు చుట్టపక్కన నివాసం ఉంటున్నవారికి కూడా నష్టం జరుగుతుంది.



**3 / 5**

కొన్నిసార్లు ఆస్తి నష్టంతో పాటు ప్రాణనష్టం కూడా సంభవించవచ్చు. పైపుపై పగుళ్లు లేదా రంధ్రాలు కనిపిస్తుంటే వెంటనే మార్చుకోవాలి. ఇక కనెక్షన్లు దెబ్బతినప్పుడు, చివరి భాగాల్లో తుప్పు పట్టినప్పుడు, పైప్ గట్టిగా మారినప్పుడు వెంటనే మార్చుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పైప్ మార్చేటప్పుడు రెగ్యులేటర్ నాబ్ ఆపేయాలి.

**4 / 5**

స్టవ్, రెగ్యులేటర్‌కు కరెక్టుగా ఫిట్ అయ్యే పైప్‌ను మాత్రమే అమర్చాలి. భద్రతా క్లాంప్‌లు బిగించాలి. మీకు బిగించడం తెలియకపోతే టెక్నీషియన్ లేదా గ్యాస్ ఏజెన్సీ డెలివరీ బాయ్ సాయం తీసుకోండి. గట్టిగా బిగించకపోతే గ్యాస్ లీకయ్యే ప్రమాదం ఉంటుందని గుర్తుంచుకోండి.

## అద్దె ఇంట్లో ఉంటున్నారా? గోడతో పనిలేకుండా చల్లటి గాలినిచ్చే పోర్టబుల్ ఏసీలు!



ఈ AC\T ఎక్కువగా సగం లేదా ఒక టన్ను సామర్థ్యంతో వస్తాయి. ఈ ఏసీకి ఒక పొడవైన పైపు అమర్చబడి ఉంటుంది. ఇది గది నుండి వేడి గాలిని బయటకు తీస్తుంది. మార్కెట్లో అనేక కంపెనీల నుండి మీరు చక్రాల ాజలను కొనుగోలు చేయవచ్చు.. సాధారణంగా సమ్మర్ రాగానే కూలర్లు, ఏసీలు ఎక్కువగా వాడుతుంటారు. అయితే ఇప్పుడు చలికాలం తర్వాత రాబోయేది సమ్మర్ సీజన్. అయితే ఏసీలు అయితే గోడకు అమర్చాల్సి ఉంటుంది. కానీ ఈ ఏసీలాంటి కూలింగ్ వచ్చే పోర్టబుల్ ఏసీని ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవచ్చు. అంతేకాదు ఇల్లంతా ఎక్కడైనా తిప్పవచ్చు. ప్రతి గదిలో ఎక్కడైనా కూలింగ్ చేసుకోవచ్చు. మీకు కూలర్ లాగా తిరుగుతూ చల్లని గాలిని అందించగల అటువంటి ాజ గురించి తెలుస్నుందాం.అది విండో ఏసీ అయినా లేదా స్ప్లిట్ ఏసీ అయినా, రెండింటినీ ఇంట్లో అమర్చడానికి గోడకు అమర్చవచ్చు. అద్దె ఇంట్లో ఈ సమస్య మరింత పెరుగుతుంది. కొన్నిసార్లు ఇంటి యజమాని అనుమతి కూడా తీసుకోవలసి ఉంటుంది. కానీ మీరు అలాంటి సమస్యను ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు. మీరు ఎలాంటి గోడ అవసరం లేని ాజని ఏర్పాటు చేసుకోవచ్చు.ఈ టైర్ ఏసీని ఏ గదిలోనైనా, ఎప్పుడైనా తీసుకెళ్లవచ్చు.

### వీల్డ్ ఏసీ?

ఈ ాజలు ఎక్కువగా సగం లేదా ఒక టన్ను సామర్థ్యంతో వస్తాయి. ఈ ఏసీకి ఒక పొడవైన పైపు అమర్చబడి ఉంటుంది. ఇది గది నుండి వేడి గాలిని బయటకు తీస్తుంది. మార్కెట్లో అనేక కంపెనీల నుండి మీరు చక్రాల ాజలను కొనుగోలు చేయవచ్చు. ఇందులో బ్లూస్టార్, వోల్టాస్, ఫిలిప్స్, ఉషా వంటి కంపెనీలు ఉన్నాయి. ఈ ఏసీల ధర రూ.35 వేల వరకు ఉంటుంది. మీరు ఆన్‌లైన్ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ నుండి కొనుగోలు చేస్తే డిస్కౌంట్ ప్రయోజనాన్ని కూడా పొందవచ్చు.

### బ్లూ స్టార్ 1 టన్ పోర్టబుల్ ఏసీ:

బ్లూ స్టార్ ఫిక్స్‌డ్ స్పీడ్ ఏసీ అంత ఖరీదైనది కాదు. ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ లలో తగ్గింపు ధరలతో అందుబాటులో ఉంటాయి. దీని ధరను సుమారు రూ.. 30 వేలకుపైనే ఉంటుంది. అయితే వచ్చేది సమ్మర్ కాబట్టి షాపులు, ఆన్ లైన్ లలో డిస్కౌంట్లతో పొందవచ్చు. ఈ రిమోట్ కంట్రోల్డ్ ఏసీని ఏ గదిలోకైనా, ఎప్పుడైనా తీసుకెళ్లవచ్చు. ఒక గది చల్లబడిన తర్వాత దానిని మరొక గదిలో ఉపయోగించవచ్చు. మీరు ఈ ాజని నో-కాస్ట్ ఙవీ× సదుపాయంతో కూడా కొనుగోలు చేయవచ్చు. కూలర్ లాగా ఏ గదిలోకైనా తీసుకెళ్లగల ఇలాంటి ాజలు ఇంకా చాలా వస్తున్నాయి. దీనిని గోడలకు అమర్చుండా సులభంగా వాడుకునే విధంగా ఉంటుంది. బరువులో, పరిమాణం విషయంలో చాలా తక్కువగా ఉంటుంది.

# మెంతులను ఇలా వాడారంటే..100 ఏళ్లు మీ గుండె సేఫ్..! తప్పక తెలుసుకోండి..











మెంతులతో ఆరోగ్యానికి అనేక లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అనేక వైద్య పరిశోధనలు సైతం మెంతులు శరీరానికి ఎంతో మేలు చేస్తాయని చెబుతున్నాయి.. ముఖ్యంగా రాత్రి పూట నీళ్లల్లో నానబెట్టిన మెంతి నీరు ఉదయాన్నే తీసుకుంటే ఫలితాలు అధికంగా ఉంటాయట. అయితే, మెంతులను తినేందుకు ఇంతకంటే మెరుగైన, శక్తివంతమైన పద్ధతి మరొకటి ఉందని చెబుతున్నారు. అదేంటంటే.. మెంతులను నెయ్యిలో వేయించి పాలలో కలుపుకుని తీసుకోవడం వల్ల అమోఘమైన ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయని చెబుతున్నారు. ఆ సీక్రెట్స్ ఏంటో తెలియాలంటే పూర్తి వివరాల్లోకి వెళ్ళొందే..ఉదయాన్నే ఖాళీ కడుపుతో గ్లాసుడు మెంతి నీళ్లు తాగితే ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం చాలామంది ఇది ఫాలో అవుతున్నారు కూడా. పరగడుపునే ఈ నీటిని తీసుకోవటం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ కంట్రోల్ లో ఉంటాయి. బరువు తగ్గడానికి కూడా హెల్ప్ అవుతుంది. అయితే పోషకాహార నిపుణుల ప్రకారం.. అదే మెంతులను నెయ్యిలో వేయించి పాలలో కలుపుకుని తీసుకోవడం వల్ల ఊహించని లాభాలు ఉన్నాయని చెబుతున్నారు.

సాధారణంగా మెంతులు చేదుగా ఉంటాయి. కానీ వాటిని నెయ్యిలో దోరగా వేయించడం వల్ల ఆ చేదుదనం చాలా వరకు తగ్గిపోతుందట. పైగా వీటికి చక్కటి సువాసన వస్తుంది. ఇలా వేయించిన మెంతులకు మంచి రుచి పెరగడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపు అవుతాయని చెబుతున్నారు. మెంతులలో మంచి ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీనిని నెయ్యితో వేయించినప్పుడు నెయ్యిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. ఇది మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వేయించిన మెంతులను పాలలో కలపడం వల్ల ప్రయోజనాలు మరింత పెరుగుతాయి. మెంతులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. నెయ్యితో కలిపి తీసుకున్నప్పుడు ఈ గుణం మరింత ప్రభావవంతంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మెంతులలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. నెయ్యితో కలిసినప్పుడు ఇవి రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ ను నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. వేయించిన మెంతులు పాలతో కలపడం వల్ల అదనపు ప్రయోజనాలు అందుతాయి. పాలు కడుపులో మంట, అసౌకర్యం వంటి సమస్యలను తగ్గించి ఉపశమనాన్ని కలిగిస్తాయి. మెంతులు పేగుల ఆరోగ్యానికి మేలు చేస్తే, పాలు కడుపుకు చల్లదనాన్నిస్తాయి. ఈ రెండింటి కలయిక జీర్ణవ్యవస్థకు ఒక వరం లాంటిది. ఈ మిశ్రమం శరీరంలో పోషకాల శోషణను మెరుగుపరుస్తుంది. ఇందుకోసం ఒక టీస్పూన్ మెంతులను కొద్దిగా నెయ్యిలో దోరగా వేయించి, వాటిని ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో కలుపుకుని రాత్రి పడుకునే ముందు లేదా ఉదయం తాగవచ్చు.

# రాత్రిపూట ఇలాంటి లక్షణాలు కనిపిస్తే బీ అలర్ట్ మీ కిడ్నీలు డేంజర్‌లో ఉన్నట్టే..!



రాత్రి నిద్ర లేస్తే.. విశ్రాంతి లేకపోవడం, నిద్రపోవడంలో ఇబ్బంది, తరచుగా మేల్కొవడం, నిద్ర నాణ్యత సరిగా లేకపోవడం వంటివి మూత్రపిండాల సంబంధిత సమస్యకు సంకేతం కావచ్చు అంటున్నారు వైద్యులు. నిద్రలో తరచుగా కండరాల నొప్పులు, ఆకస్మిక కుదుపులు అలసటను మాత్రమే సూచిస్తాయి. అవి కాల్షియం, ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను సూచిస్తాయి. ఇది మూత్రపిండాల వైఫల్యం వల్ల సంభవించవచ్చు. మన శరీరాన్ని శు భ్రంగా ఉంచడానికి పనిచేసే మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే.. దాని ఎఫెక్ట్ రాత్రిపూట స్పష్టంగా కనిపిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట మన శరీరంలో కనిపించే కొన్ని లక్షణాలు మన మూత్రపిండాలు ఆరోగ్యంగా లేవని చెప్పటానికి సంకేతాలు అంటున్నారు. అలాంటి లక్షణాల గురించి మనం తప్పక తెలుసుకోవాలి. ఎందుకంటే..ఒక్కోసారి మనం చేసే చిన్న నిర్లక్ష్యంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కిడ్నీలు సరిగ్గా పనిచేసినప్పుడే మనం ఆరోగ్యం ఉండేందుకు దోహదపడుతుంది. లేదంటే..ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటున్నారు నిపుణులు. మీ కిడ్నీ సమస్యల్లో ఉందని చెప్పే కొన్ని సంకేతాలను ఇక్కడ చూద్దాం..

మీరు ఉదయం లేదా అర్ధరాత్రి నిద్ర లేచినప్పుడు మీ కాళ్ళు వాపుగా ఉంటే జాగ్రత్తగా ఉండాలని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారను. ఎందుకంటే..మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని అంటున్నారు. రాత్రిపూట మేల్కొని తరచుగా బాత్రూమ్‌కు వెళ్లాల్సి రావడం కూడా సాధారణ విషయం కాదని అంటున్నారు. రెండు నుండి మూడు గంటలకు లేస్తుంటే, మూత్రపిండాలు సామర్థ్యాన్ని కోల్పోతున్నాయని సంకేతం కావచ్చు అంటున్నారు. రాత్రి బాగా నిద్రపోయినా మీరు రోజంతా తల తిరుగుతున్నట్లు, నిరంతరం అలసిపోయినట్లు, నీరసంగా ఉన్నట్లు అనిపిస్తే మీ మూత్రపిండాలు మీ శరీరం నుండి టాక్సిన్స్ తొలగించలేకపోతున్నాయని అర్థం.

మూత్రపిండాలు తమ పనిని చేయడంలో విఫలమైనప్పుడు శరీరంలో ద్రవం పేరుకుపోతుంది. ఇది ఊపిరితిత్తులకు చేరుతుంది. నిద్రలో ఈ సమస్య గుర్తించదగినదిగా మారుతుంది. రాత్రి నిద్ర లేస్తే.. విశ్రాంతి లేకపోవడం, నిద్రపోవడంలో ఇబ్బంది, తరచుగా మేల్కొవడం, నిద్ర నాణ్యత సరిగా లేకపోవడం వంటివి మూత్రపిండాల సంబంధిత సమస్యకు సంకేతం కావచ్చు అంటున్నారు వైద్యులు. నిద్రలో తరచుగా కండరాల నొప్పులు, ఆకస్మిక కుదుపులు అలసటను మాత్రమే సూచిస్తాయి. అవి కాల్షియం, ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను సూచిస్తాయి. ఇది మూత్రపిండాల వైఫల్యం వల్ల సంభవించవచ్చు. ఆరోగ్య నిపుణులు, ఇతర అధ్యాయనాల ద్వారా అందిన సమాచారం మేరకు ఈ వివరాలు అందిస్తున్నాం.. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా సందేహాలు,సమస్యలు ఉన్నా వైద్యులను సంప్రదించడమే మంచిదని గమనించగలరు.

# పైనాపిలే కదా అని తీసిపారేయకండి.. ప్రయోజనాలు తెలిస్తే షాకవుతారు!



పైనాపిల్ మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులోని విటమిన్ సి ముడుతలను తగ్గిస్తుంది. ఇది చర్మానికి హానిని కూడా నివారిస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల ముఖంలో మెరుపు పెరుగుతుంది. పైనాపిల్ శరీరంలో మంటను తగ్గించడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. పైనాపిల్ పండు, జీర్ణక్రియకు సహాయం చేయడం నుండి రోగనిరోధక శక్తిని మెరుగుపరచడం వరకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అలాగే, ఈ పండులో విటమిన్ సి, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. పరిశోధనలన్నీ క్యాన్సర్‌తో పోరాడటానికి, మీ చర్మం మెరుపును పెంచడంలో ఇది ఉపయోగపడుతుందని వెల్లడిస్తున్నాయి. దాని మరిన్ని ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.

## పైనాపిల్ ప్రయోజనాలు ఏమిటి?

విటమిన్లు, ఖనిజాలతో సమృద్ధిగా: పైనాపిల్ పండులో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరం రోజువారీ పనితీరుకు అవసరం. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ అండ్ ఫుడ్ సైన్సెస్‌లో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం, పైనాపిల్స్‌లో ఫైబర్, పొటాషియం, కాల్షియం కూడా తగిన మొత్తంలో ఉంటాయి. అందుకే దీన్ని తీసుకోవడం చాలా మంచిది. పైనాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి: మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో యాంటీఆక్సిడెంట్లు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. కణాల నష్టంతో పోరాడుతుంది. అలాగే తీవ్రమైన వ్యాధుల నుండి రక్షిస్తుంది. అందుకే మీరు మీ ఆహారాన్ని మరింత ఆరోగ్యవంతంగా మార్చుకోవడానికి ఈ పండును తినవచ్చు. జీర్ణక్రియలో సహాయాలు: పైనాపిల్ పండు మరొక ప్రయోజనం ఏమిటంటే ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉంటుంది: పైనాపిల్ ఫైబర్ గొప్ప మూలం. ఇది మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. దీర్ఘకాలిక మలబద్ధకం సమస్యతో బాధపడే వారికి పైనాపిల్ పండు మంచి ఔషధం.

క్యాన్సర్ నివారించవచ్చు: పైనాపిల్ తినడం వల్ల క్యాన్సర్ నివారించవచ్చు. ఎందుకంటే చాలా క్యాన్సర్లు ఆక్సీకరణ ఒత్తిడి వల్ల వస్తాయి. పైనాపిల్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించే గుణం ఉంది. తద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అందుకే క్యాన్సర్ చికిత్సకు కూడా దీన్ని ఉపయోగిస్తారని అధ్యయనం చెబుతోంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: పైనాపిల్ శరీరంలో మంటను తగ్గించడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. నొప్పిని తగ్గించే లక్షణాలు: పైనాపిల్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నందున, ఇది నొప్పిని తగ్గిస్తుంది. ఫుడ్స్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ఆర్థరైటిస్ వల్ల కలిగే నొప్పికి చికిత్స చేయడానికి పైనాపిల్ మంచిదని పేర్కొంది. ఇది వెన్నునొప్పిని కూడా తగ్గిస్తుంది. ఇది ఋతు నొప్పిని కూడా తగ్గిస్తుంది. కానీ ఋతు చక్రం మొదటి మూడు రోజులలో తీసుకోవాలి. ఆరోగ్యకరమైన చర్మం మీ సొంతం అవుతుంది: పైనాపిల్ మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులోని విటమిన్ సి ముడుతలను తగ్గిస్తుంది. ఇది చర్మానికి హానిని కూడా నివారిస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల ముఖంలో మెరుపు పెరుగుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించండి.

# ఉదయాన్నే జీలకర్ర నీరు తాగితే ఎలాంటి లాభాలు ఉంటాయో తెలిస్తే ఆశ్చర్యపోతారు!



జీలకర్ర వాడకం ఆరోగ్య ప్రయోజనాలలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రముఖ డైటీషియన్ ఆయుషి యాదవ్ మాట్లాడుతూ.. రోజూ జీలకర్ర నీటిని తాగితే అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి, దాని నీటిని తాగడం చాలా ముఖ్యం.. జీలకర్ర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది అందరి ఇళ్లలో ప్రతి వంటగదిలో అందుబాటులో ఉంటుంది. జీలకర్ర అనేది ప్రతి వంటల్లో ఉపయోగిస్తుంటారు. దీని వల్ల ఆహారం రుచిగా ఉండడమే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. జీలకర్ర వాడకం ఆరోగ్య ప్రయోజనాలలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రముఖ డైటీషియన్ ఆయుషి యాదవ్ మాట్లాడుతూ.. రోజూ జీలకర్ర నీటిని తాగితే అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి, దాని నీటిని తాగడం చాలా ముఖ్యం. జీలకర్ర నీటిని ఖాళీ కడుపుతో తాగితే శరీరంలోని అనేక వ్యాధులు నయమవుతాయి. బలహీనమైన శరీరాన్ని బలోపేతం చేయడంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీన్ని రోజూ తాగడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇందులో అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. జీలకర్రలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది మీ వ్యాధిని నయం చేయడంలో మీకు చాలా సహాయపడుతుంది. మీరు ప్రతిరోజూ ఉదయం తప్పనిసరిగా జీలకర్ర నీటిని తాగాలి. ఇది శరీరంలో వాపులను తగ్గించడానికి కూడా పనిచేస్తుంది. ఇది మాత్రమే కాదు, వివిధ వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచడంలో ఇది చాలా సహాయపడుతుంది. అలాగే శరీరంలోని మురికిని తొలగిస్తుంది. చాలా మందికి శ్వాస సంబంధిత సమస్యలు చాలా ఉన్నాయి. మీరు ఖాళీ కడుపుతో ప్రతిరోజూ జీలకర్ర నీటిని తాగితే, మీరు శ్వాస ఆరోగ్యానికి సంబంధించిన అనేక సమస్యల నుండి బయటపడవచ్చు. శ్వాసకోశంలో ఉపశమనం కలిగించవచ్చు. మీరు దాని నీటిని చాలా వేడిగా తాగాల్సిన అవసరం లేదు. మీరు దానిని గోరువెచ్చగా మాత్రమే తాగాలి. జీలకర్ర నీటిలో యాంటీఆక్సిడెంట్ పదార్థాలు ఉన్నాయి. ఇది మీ శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో మీకు సహాయపడుతుంది. ప్రతిరోజూ ఉదయం నిద్రలేచిన తర్వాత ఈ నీటిని తాగాలి.

# కామెర్లు వచ్చినప్పుడు కళ్ళు, గోర్లు ఎందుకు పసుపు రంగులోకి మారుతాయి? కారణం ఇదే



కాలేయం చనిపోయిన కణాలను ఫిల్టర్ చేయలేనప్పుడు, రక్తంలో బిలిరుబిన్ పరిమాణం పెరగడం ప్రారంభమవుతుంది. ఇది శరీరంలోని ఇతర భాగాలకు చేరుకుంటుంది. దీనివల్ల శరీరంలోని అన్ని భాగాలలో పసుపు రంగు వస్తుంది. దీనిని కామెర్లు అంటారు. ఈ వ్యాధిని రక్త పరీక్ష.. కామెర్లు ఒక సాధారణ ఆరోగ్య సమస్య. ఇది సోకినప్పుడు శరీరంలో పసుపు రంగు కనిపించడం ప్రారంభమవుతుంది. దీని ప్రభావం కళ్ళ నుండి గోళ్ళ వరకు కనిపిస్తుంది. వాటిని విస్మరించడం వల్ల కొన్నిసార్లు శరీరంలో ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. కామెర్లు వచ్చిన తర్వాత కళ్ళు, గోళ్ళు ఎందుకు పసుపు రంగులోకి మారుతాయో తెలుసుకుందాం. ఈ లక్షణాలను చూసిన తర్వాత మనం ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలి?

### అందుకే పసుపు రంగు కనిపిస్తుంది

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బిలిరుబిన్ ఎర్ర రక్త కణాలలో కనిపిస్తుంది. శరీరంలో అప్పుడప్పుడు ఎర్ర రక్త కణాలు ఏర్పడి చనిపోతాయి. కాలేయం చనిపోయిన కణాలను ఫిల్టర్ చేయడానికి పనిచేస్తుంది. కాలేయం చనిపోయిన కణాలను ఫిల్టర్ చేయలేనప్పుడు, రక్తంలో బిలిరుబిన్ పరిమాణం పెరగడం ప్రారంభమవుతుంది. ఇది శరీరంలోని ఇతర భాగాలకు చేరుకుంటుంది. దీనివల్ల శరీరంలోని అన్ని భాగాలలో పసుపు రంగు వస్తుంది. దీనిని కామెర్లు అంటారు. ఈ వ్యాధిని రక్త పరీక్ష ద్వారా గుర్తిస్తారు.

### ఈ లక్షణాలు కనిపిస్తాయి

కళ్ళు, గోర్లు, మూత్రం పసుపు రంగులోకి మారడం
చర్మం పసుపు రంగులో కనిపిస్తుంది
ఆకలి లేకపోవడం
వికారం
ఏమీ తినాలని అనిపించకపోవడం
కడుపు నొప్పి
అలసిపోయినట్లు అనిపిస్తుంది
బరువు తగ్గడం
ప్రారంభ దశలో వైరల్ జ్వరం సమస్య
చలిగా అనిపిస్తుంది
కడుపు నొప్పి
టారీ బ్లాక్ కలర్ స్టూల్స్
ఇలా మిమ్మల్ని మీరు రక్షించుకోండి:
కలుషితమైన ఆహారాన్ని నివారించండి
మద్యం సేవించవద్దు
మరిగించిన నీరు తాగాలి.
నూనె పదార్థాలను నివారించండి
కారంగా ఉండే ఆహారానికి దూరంగా ఉండండి
భోజనం చేసేటప్పుడు శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించండి.
మీకు ఏవైనా లక్షణాలు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించండి
కామెర్లు కారణంగా వచ్చే సమస్యలు
హెపటైటిస్ ఎ, బి, సి, డి, ఇ వంటి వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల ఈ సమస్య రావచ్చు.
పారాసెటమాల్ వంటి కొన్ని మందుల అధిక మోతాదు వల్ల ఇది జరగవచ్చు.
విషపూరిత పుట్టగొడుగుల వంటి విష పదార్థాల వినియోగం వల్ల ఇది జరగవచ్చు.
ఈ పరిస్థితి గిల్బర్ట్ సిండ్రోమ్, డుబిన్-జాన్సన్ సిండ్రోమ్ మొదలైన పుట్టుకతో వచ్చే రుగ్మతల వల్ల తలెత్తవచ్చు.
పిత్త వాహిక లేదా పిత్తాశయ రాళ్ళు అడ్డుకోవడం వల్ల కూడా కామెర్లు వస్తాయి.
కాలేయ క్యాన్సర్

### ఇది కాలేయాన్ని దెబ్బతీస్తుందా?

కామెర్లు కాలేయాన్ని దెబ్బతీస్తాయి. ఈ వ్యాధికి కారణాన్ని తెలుసుకోవడం ముఖ్యం. కాలేయం సరిగ్గా పనిచేయలేనప్పుడు బిలిరుబిన్ శరీరం నుండి బయటకు రాదు. శరీరంలో దాని స్థాయి పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో కామెర్లతో పాటు ముదురు మూత్రం, తేలికపాటి మలం, అలసట, వికారం లేదా వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే, అది కాలేయం దెబ్బతిన్నట్లు సంకేతం కావచ్చు.

# పుస్తక సమీక్ష




ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సకాలంలో వర్షం పడితే రైతులకు సంబరం. ఏ కారణంతోనైనా వరుణుడు అలిగితే రైతుల కంట్లో కన్నీళ్ల ధారలే. వర్షచ్ఛాయ ప్రాంతం కావడంతో ఈ జిల్లాలో వాన కోసం కళ్లలో వత్తులు వేసుకుని ఎదురుచూస్తుంటారు. గంగుల నరసింహారెడ్డి 'వాన కురిసింది' కథా నేపథ్యం ఈ వాతావరణమే. ఈ కథలో రైతు అనంతరెడ్డి తన పంటకు అదునైన వానకోసం ఎదురుచూస్తుంటాడు. ఇల్లేమో వానొస్తే కురిసే మట్టిమిద్దె. కూతురు, అల్లుడు తొలిరాత్రి సందర్భంలో వానజల్లు మొదలవుతుంది. ఓవైపు ఇల్లు కురుస్తుంటుంది. దీంతో ఆ కొత్తజంట వాన కురవడమే ముఖ్యమని తమ సమాగమాన్ని వాయిదా వేసుకుంటుంది. రైతు సంతోషమే ప్రధానమని చాటుతుందీ కథ. ఈ సంకలనంలోని మరో 13 కథలు.. దేనికవే ప్రత్యేకం. రాత్రివేళ ఎన్నో భయాల మధ్య సమాజంలో ఓ వివాహితకు భద్రత కలిగినా, ఇంట్లో భర్త అనుమానించిన వైనం 'కుళ్లిన సంఘం'లో కనిపిస్తుంది. పల్లెల్లో కులాధిపత్యం నీడన బడుగుల బాధలను 'ప్రశ్న' కళ్లకు కడుతుంది. బ్యాంకులిచ్చే చాలీచాలని రుణాలతో చిన్న రైతులకు ఎదురయ్యే విపత్కర పరిస్థితిని 'ఎ లోన్ స్టోరీ' వివరిస్తుంది. పిరికితనానికి, మంచితనానికి మధ్య తేడాను 'రాముడు మంచి బాలుడు' తేటతెల్లం చేస్తుంది. 'ఒడిబియ్యం' మనుషుల మధ్య అనుబంధాలే ముఖ్యమని చాటుతుంది. 'కొనుక్కోవాలి' కథ వృద్ధులైన తల్లిదండ్రులు పిల్లల ఆప్యాయతను ఎలా పొందాలో వెల్లడిస్తుంది. వృద్ధాశ్రమం నుంచి సొంతూరు వెళ్లిన మనిషి తన మిత్రులతో ఆనందంగా గడపడానికి ఏ నిర్ణయం తీసుకున్నాడో 'శిథిల సంధ్యలో చిరుదీపం' తెలుపుతుంది. గంగుల నరసింహారెడ్డి వివిధ సందర్భాల్లో రాసిన ఈ కథలు పాఠకుల్లో మంచిని పెంచేలా సాగుతాయి.